


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 19 సంచిక : 69 | 22-05-2026 శుక్రవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00



## కార్మికులకు ప్రభుత్వం శుభవార్త

2 లో..

### కనీస వేతనాలు అమలుకు నిర్ణయం

### కేబినెట్ సబ్‌కమిటీ నిర్ణయాలకు ఆమోదం


### లబ్దిపొందనున్న 1.11 కోట్ల మంది కార్మికులు

### బండి తనయుడు భగీరథను పోలీసులే అరెస్ట్ చేశారు

### కెటిఆర్ ఇంకా ప్రభుత్వంలోనే ఉన్నాడన్న భ్రమలో ఉన్నారు

### మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

కార్మికులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. కనీస వేతనాలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర సచివాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి కీలక విషయాలను వెల్లడించారు. కార్మికుల కనీస వేతనాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సీఎం రేవంత్ తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో 1.11 కోట్ల మంది కార్మికులు నష్టపోయా రని.. అందుకే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీని నియమించామని అన్నారు. సబ్ కమిటీ నివేదించిన అంశాలపై చర్చించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తరఫున శుభాకాంక్షలు. కార్మికులను నాలుగు కేటగిరీలుగా చేశాం. అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైలీ స్కిల్డ్‌గా విభజించాం. వర్క్ జోన్లను మూడు భాగాలుగా విభజించాం. జోన్-1లో మున్సిపల్ కార్పొరేషన్స్, జోన్-2లో మున్సిపాలిటీలు, జోన్-3లో గ్రామీణ ప్రాంతాలను తీసుకుని కనీసవేతనం నిర్ణయించాం అన్నారు.




## ఇరాన్‌తో తలగొక్కున్న అమెరికా

### భారీగా పెరిగిన సైనిక వ్యయం

### సుమారు రూ.2.4 లక్షల కోట్లు చేరినట్లు అంచనా

ఇరాన్ పై యుద్ధంతో అమెరికాకు భారీ నష్టం వాటిల్లిందని యుఎస్ కాంగ్రెస్ రీసెర్చ్ సర్వీస్ (సిఆర్ఎస్ ) ఒక నివేదికలో తెలిపింది. ఈ నష్టాల కారణంగా పెంటగాన్ అంచనా వేసిన సైనిక కార్యాచరణ వ్యయం భారీగా పెరిగి 29 బిలియన్ డాలర్లకు అంటే సుమారు రూ.2.4 లక్షల కోట్లు చేరినట్లు తెలిపారు. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయిల్ సంయుక్తంగా ఇరాన్ పై దాడులకు దిగిన సంగతి తెలిసిందే.

2



## ఆఫ్రికాలో తీవ్రం అవుతున్న ఎబోలా

ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కేంద్ర ఆరోగ్య కార్యదర్శి అధ్యక్షతన ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఆరోగ్య కార్యదర్శులు హాజరయ్యారు. సమావేశంలో ఎబోలా వైరస్ నివారణకు అవసరమైన ముందుజాగ్రత్తలు, ఆరోగ్య సన్నాహాలు, అత్యవసర స్పందన చర్యలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.

2



## రూపాయి పతనంపై ఆర్‌బిఐ దిద్దుబాటు

రూపాయి విలువను స్థిరీకరించడానికి, వడ్డీ రేట్ల పెంపుతో సహా అందుబాటులో ఉన్న అన్ని ప్రత్యామ్నాయ మార్గాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) పరిశీలిస్తోందని సంబంధిత అధికారులను ఉద్దేశించి 'బ్లూమ్‌బెర్గ్' గురువారం ఒక నివేదికలో వెల్లడించింది. రూపాయి పతనాన్ని అడ్డుకునేందుకు, తదుపరి కార్యాచరణపై చర్చించేందుకు గవర్నర్ సంజయ్ మల్హోత్రాతో సహా ఆర్‌బీఐ ఉన్నతాధికారులు వరుస అంతర్గత సమావేశాలు నిర్వహించినట్లు ఈ నివేదిక పేర్కొంది.

2

## దేశం కోసం ప్రాణాలర్పించిన మహానేత రాజీవ్



2

### సాంకేతికతను దేశానికి పరిచయం చేసిన రాజీవ్

### రాజీవ్‌కు నివాళి అర్పించిన సిఎం రేవంత్

దేశం కోసం ప్రాణాలర్పించిన మహా నాయకుడు రాజీవ్‌గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా సచివాలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి సీఎంతో పాటు కాంగ్రెస్ నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సాంకేతిక విప్లవాన్ని దేశానికి అందించిన గొప్ప దార్శనికుడు అని కొనియాడారు. 'కంప్యూటర్, ఐటీ, టెలికామ్‌లను దేశానికి తీసుకువచ్చింది ఆయనే. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు తెచ్చారు. రాహుల్‌గాంధీ కుటుంబం దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసింది.

## ఘనంగా సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

### కంచి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి రాక

### పుణ్యస్నానాలు ఆచరించిన మంత్రులు సురేఖ, శ్రీధర్ బాబు

2



## విజయ్ కేబినేట్‌లో కొత్తగా 23 మందికి చోటు

### ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు మంత్రి యోగం

చెన్నై,

తమిళనాడు ముఖ్యమంత్రి, టీవీకే పార్టీ అధినేత విజయ్ తన కేబినెట్‌ను విస్తరించారు. కొత్తగా 23 మంది ఎమ్మెల్యేలు నేడు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. 21 మంది టీవీకే ఎమ్మెల్యేలతో పాటు మిత్రపక్షం కాంగ్రెస్‌కు చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో చోటుదక్కింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం, తనకు మద్దతిచ్చిన కాంగ్రెస్‌తో పాటు ఐయూఎమ్ఎల్, వీసీకే పార్టీలకు కూడా సీఎం విజయ్ కేబినెట్ బెర్తు ఆఫర్ చేశారు. అయితే, మరికొంతకాలం తరువాత ఐయూఎమ్ఎల్, వీసీకేలు కేబినెట్‌లో చేరే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. సీపీఐ, సీపీఎంలను కూడా సీఎం విజయ్ మంత్రివర్గంలోకి ఆహ్వానించినట్టు మంత్రి ఆధవ్ అర్జున తెలిపారు.

## విదేశీ పర్యటన ముగించుకున్న ఢిల్లీకి ప్రధాని మోడీ

### విదేశీ ప్రతినిధులకు విలువైన కానుకలు అందచేత



2

## పుల్వామా ఉగ్రదాడి సూత్రధారి హతం

### ఆక్రమిత కాశ్మీర్‌లో దుండగుల చేతిలో హతం

న్యూఢిల్లీ,

2019 పుల్వామా ఉగ్రదాడికి కీలక సూత్రధారిగా భావిస్తున్న హమ్జా బుర్హాన్ పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో హతమైనట్లు సమాచారం. ముజఫరాబాద్‌లో గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరపడంతో అతడు మృతి చెందినట్లు వార్తలు వస్తున్నాయి. 2019 ఫిబ్రవరి 14న జమ్మూ కశ్మీర్‌లోని పుల్వామాలో సీఆర్‌పీఎఫ్ కాన్వాయ్‌పై జరిగిన ఆత్మాహుతి దాడిలో 40 మంది జవాన్లు మరణించారు .పుల్వామా దాడికి పాకిస్థాన్‌కు చెందిన జైష్-ఎ-మహ్మద్ ఉగ్రసంస్థ బాధ్యత వహించింది. జైష్-ఎ-మహ్మద్ సంస్థకు అనుబంధంగా పని చేసిన హమ్జా బుర్హాన్ పుల్వామా దాడి ప్రణాళికలో కీలక పాత్ర పోషించాడని భారత దర్యాప్తు సంస్థలు అనుమానించాయి. తాజాగా అతడు గుర్తు తెలియని వ్యక్తుల చేతుల్లో హతమవడం సంచలనంగా మారింది . ఇటీవల పాకిస్థాన్‌లో భారత వ్యతిరేక ఉగ్రవాదులు వరుసగా గుర్తు తెలియని వ్యక్తుల దాడుల్లో హతమవుతున్న ఘటనలు పెరుగుతున్నాయి. గతంలో పఠాన్‌కోట్, సంజ్వాన్, కాందహార్ హైజాక్ వంటి ఘటనలతో సంబంధం ఉన్న పలువురు ఉగ్రవాదులు కూడా ఇదే తరహాలో మృతి చెందారు. కాగా, హమ్జా బుర్హాన్ హత్య వెనుక ఎవరు ఉన్నారో కనిపెట్టేందుకు స్థానిక అధికారులు దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం.

# కార్మికులకు ప్రభుత్వం శుభవార్త

## కనీస వేతనాలు అమలుకు నిర్ణయం

## కేబినేట్ సబ్‌కమిటీ నిర్ణయాలకు ఆమోదం

## లబ్ధిపొందనున్న 1.11 కోట్ల మంది కార్మికులు

## బండి తనయుడు భగీరథను పోలీసులే అరెస్ట్ చేశారు

## కెటిఆర్ ఇంకా ప్రభుత్వంలోనే ఉన్నాడన్న భ్రమలో ఉన్నారు

## మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

కార్మికులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. కనీస వేతనాలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర సచివాలయంలో మీడియా సమావేశం



ఏర్పాటు చేసి కీలక విషయాలను వెల్లడించారు. కార్మికుల కనీస వేతనాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సీఎం రేవంత్ తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో 1.11 కోట్ల మంది కార్మికులు నష్టపోయా రని.. అందుకే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీని నియమించామని అన్నారు. సబ్ కమిటీ నివేదించిన అంశాలపై చర్చించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తరఫున శుభాకాంక్షలు. కార్మికులను నాలుగు కేటగిరీలుగా చేశాం. అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైలీ స్కిల్డ్‌గా విభజించాం. వర్క్ జోన్లను మూడు భాగాలుగా విభజించాం. జోన్-1లో మున్సిపల్ కార్పొరేషన్స్, జోన్-2లో మున్సిపాలిటీలు, జోన్-3లో గ్రామీణ ప్రాంతాలను తీసుకుని కనీసవేతనం నిర్ణయించాం అన్నారు. అన్‌స్కిల్డ్ కేటగిరీలో కనీస వేతనాన్ని రూ.12,750 నుంచి రూ.16 వేలకు పెంచాం. సెమీ స్కిల్డ్ కేటగిరీలో రూ.13,152 నుంచి రూ.17 వేలకు.. స్కిల్డ్ కేటగిరీలో రూ.13,772 నుంచి రూ.18,500కు పెంచాం. హైలీ స్కిల్డ్ కేటగిరీలో రూ.14,607 నుంచి రూ.20 వేలకు పెంచాం. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో 1.11 కోట్ల మంది కార్మికులకు మేలు జరుగుతుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం జూన్ 1, 2026 నుంచి అమలవుతుంద ని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మొదటిసారిగా కార్మికుల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయం ఇది. గత ప్రభుత్వం తన బాధ్యతను వదిలేసింది. మా ప్రభుత్వం బాధ్యతతో వారి ప్రయోజనం కోసం నిర్ణయం తీసుకుంది. కార్మిక నాయకుడంటే వెంకటస్వామి గుర్తొస్తారు. ఆయన వారసుడిగా మంత్రి వివేక్ వెంకటస్వామి.. కార్మికుల సంక్షేమం కోసం మంచి నిర్ణయం తీసుకున్నారు. యువతకు నేను ఒకటే సూచన చేస్తున్నా. ఐటీ, అమెరికా అనే ఆలోచనను వీడండి. ఉద్యోగాలు రాని, ఉపాధి అవకాశాలు లేని చదువులు వ్యర్థం. సాంకేతిక నైపుణ్యంతో జర్మనీ, జపాన్, సింగపూర్ లాంటి ఇతర దేశాల్లో అనేక అవకాశాలు ఉన్నాయి. అందుకే రాష్ట్ర ప్రభుత్వం స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి యువతను ప్రోత్సహిస్తోంది. ఆ దిశగా యువత దృష్టి సారించాలని సూచించారు. ప్రజా సమస్యలను, దేశాల మధ్య యుద్ధాన్ని బీజేపీ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం రాజకీయ కోణంలో చూస్తోంది. అందుకే ఎన్నికలు అయిపోగానే పెట్రోల్, డీజిల్ ధరలను రోజుకోసారి పెంచుతున్నారు. మా ప్రభుత్వం ప్రతి అంశాన్నీ దీర్ఘకాలిక దృష్టితో చూస్తుంది. అందుకే కార్మికుల కనీస వేతనం పెంపుపై నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ 80 శాతం పూర్తయింది. ఇంకా 20 శాతం మిగిలి ఉంది. ఆ ప్రక్రియ కూడా త్వరలోనే పూర్తి చేస్తాం. బీఆర్ఎస్ నేతలు మానవత్వం మరిచిపోయి వ్యవహరిస్తున్నారు. రైతుల విషయంలో శవ రాజకీయాలు చేయాలని చూస్తున్నారు. రాజకీయాల కోసం మరీ ఇంత దిగజారి వ్యవహరిస్తారా?. నిజంగా రైతులపై ప్రతిపక్షాలకు చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. పోక్సో కేసులో బండి భగీరథ్‌ను పోలీసులే అరెస్ట్ చేశారని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడిని అప్పగించి ఉంటే తమ ఇంట్లోనే అప్పగించి ఉండేవారు. పోక్సో కేసులో ఏదో సాధించినట్లు బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారు. రాజకీయాలు చేయాలనుకుంటే ఎన్నికల్లో ఓడించాలి.. అంతేకాని దిగజారి ప్రవర్తించొద్దు. కేటీఆర్ బావమరిది ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ దొరికినా నోటీసు ఇచ్చి విచారించాం. బండి భగీరథ్ విషయంలోనూ నోటీసులు ఇచ్చి విచారణ చేస్తున్నాం. పోక్సో కేసులో పోలీసులు ప్రొసీజర్ ప్రకారమే వ్యవహరిస్తున్నారు. కేటీఆర్ ఇంకా కల్వకుంట రాజ్యాంగంలోనే ఉన్నానని అనుకుంటున్నారని అంటూ ఎద్దేవా చేశారు. కేసీఆర్ దిగిపోయి చాలా రోజులు అయ్యింది. పార్టీ మీటింగ్ కోసం జగిత్యాలకు వెళ్లిన కేసీఆర్.. రాష్ట్రంలో ఇంత పెద్ద సంఘటన జరిగితే ఎందుకు బయటకు రాలేదు?. కులగణన విషయంలో సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. తెలంగాణ నిర్ణయాన్ని ఉన్నత న్యాయస్థానం సమర్థించడం మాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాం. తెలంగాణలో జనగణనతో పాటు కులగణన చేసి అన్ని వివరాలు ప్రజల ముందుంచాం. 'జనగణనలో కులగణన' విషయంలో తెలంగాణ దేశానికి దిక్సూచిగా నిలిచింది. మోదీ ప్రభుత్వం తక్షణమే జనగణనలో కులగణన చేర్చి బలహీన వర్గాలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించాలి' అని అన్నారు.

# ఇరాన్‌తో తలగొక్కున్న అమెరికా

## భారీగా పెరిగిన సైనిక వ్యయం

## సుమారు రూ.2.4 లక్షల కోట్లు చేరినట్లు అంచనా

వాషింగ్టన్, అక్షరకలం ప్రతినిధి

ఇరాన్ పై యుద్ధంతో అమెరికాకు భారీ నష్టం వాటిల్లిందని యుఎస్ కాంగ్రెస్ రీసెర్చ్ సర్వీస్ (సిఆర్ఎస్ ) ఒక నివేదికలో తెలిపింది. ఈ నష్టాల కారణంగా పెంటగాన్ అంచనా వేసిన సైనిక కార్యాచరణ వ్యయం భారీగా పెరిగి 29 బిలియన్ డాలర్లకు అంటే సుమారు రూ.2.4 లక్షల కోట్లు చేరినట్లు తెలిపారు. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయిల్ సంయుక్తంగా ఇరాన్ పై దాడులకు దిగిన సంగతి తెలిసిందే. ఈ యుద్ధంలో అమెరికాకు చెందిన సుమారు 42 అత్యాధునిక యుద్ధ విమానాలు, ఎంక్యూ-9 రీపర్ డ్రోన్లు పూర్తిగా ధ్వంసమవ్వడమో లేదా తీవ్రంగా దెబ్బతినడమో జరిగిందని ఈ నివేదిక పేర్కొంది. వర్గీకరణ, కొనసాగుతున్న పోరాట కార్యకలాపాలు, బాధ్యతను గుర్తించడం వంటి పలు కారణాల వల్ల దెబ్బతిన్న లేదా ధ్వంసమైన విమానాల సంఖ్య సవరణకు లోబడి ఉండవచ్చని సిఆర్ ఎస్ తెలిపింది. ధ్వంసమైన లేదా దెబ్బతిన్న వాయుసేన ఆస్తులలో అత్యధికంగా 24 ఎంక్యూ-9 రీపర్ డ్రోన్లు, ఒక ఎంక్యూ-4సి ట్రిటాన్ డ్రోన్ ఉన్నాయి. వీటితో పాటు నాలుగు ఎఫ్-15ఇ స్ట్రైక్ ఈగిల్ ÷టైర్ జెట్లు, ఒక అత్యాధునిక ఎఫ్-35ఎ లైట్నింగ్ ఎఎ స్టీల్త్ ÷టైర్ జెట్, ఒక ఎ-10 థండర్‌బోల్ట్ గ్రౌండ్-అటాక్ ఎయిర్‌క్రాఫ్ట్ కూడా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. శత్రువుల దాడిలో ఏడు కెసి-135 స్ట్రాటోట్యాంకర్ రీఫ్యూయలింగ్ విమానాలు, ఒక ఇ-3 సెంట్రీ అవాక్స్ (ఎడబ్ల్యుఎసిఎస్ ), నిఘా విమానం, రెండు ప్రత్యేక ఆపరేషన్ల విమానాలు, ఒక హెచ్‌హెచ్-60డబ్ల్యు రెస్క్యూ హెలికాప్టర్ దెబ్బతిన్నట్లు నివేదిక స్పష్టం చేసింది. యుఎస్ కాంగ్రెస్, కమిటీలకు విధానపరమైన, చట్టపరమైన విశ్లేషణను అందించే సిఆర్ ఎస్, రక్షణ శాఖ, యుఎస్ సెంట్రల్ కమాండ్ వార్తా నివేదికలు, ప్రకటనలను పరిశీలించడం ద్వారా ఈ నష్టాలను అంచనా వేసింది. అమెరికా రక్షణ శాఖ ఇప్పటివరకు అధికారికంగా నష్టాల పూర్తి వివరాలను వెల్లడించనప్పటికీ, దెబ్బతిన్న యుద్ధ పరికరాల మరమ్మతులు, పునరుద్ధరణ ఖర్చులు ఊహించిన దానికంటే విపరీతంగా పెరిగాయని పెంటగాన్ తాత్కాలిక కాంప్ట్రోలర్ జూల్స్ డబ్ల్యు హర్స్ట్ ఎఎఎ ప్రతినిధుల సభలో అంగీకరించిన సంగతి తెలిసిందే.

# ఆఫ్రికాలో తీవ్రం అవుతున్న ఎబోలా

## ముందు జాగ్రత్తలు ప్రకటించిన కేంద్రం

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కేంద్ర ఆరోగ్య కార్యదర్శి అధ్యక్షతన ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఆరోగ్య కార్యదర్శులు హాజరయ్యారు. సమావేశంలో ఎబోలా వైరస్ నివారణకు అవసరమైన ముందుజాగ్రత్తలు, ఆరోగ్య సన్నాహాలు, అత్యవసర స్పందన చర్యలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం భారతదేశంలో ఎలాంటి ఎబోలా కేసులు నమోదు కాలేదని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఆఫ్రికా దేశాల్లో వైరస్ తీవ్రంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించడంతో కేంద్రం అప్రమత్త చర్యలు ప్రారంభించింది. దేశంలోని అంతర్జాతీయ విమానాశ్రయాలు, ఓడరేవుల్లో నిఘా వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. విదేశాల నుంచి వచ్చే ప్రయాణికుల స్క్రీనింగ్, అనుమానితులను క్వారంటైన్‌లో ఉంచడం, ప్రత్యేక పరీక్షా సదుపాయాలు కల్పించడం వంటి అంశాలపై రాష్ట్రాలకు వివరణాత్మక మార్గదర్శకాలు పంపింది. అదేవిధంగా ఆసుపత్రుల్లో ప్రత్యేక ఐసోలేషన్ వార్డులు ఏర్పాటు చేయాలని, వైద్య సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని సూచించింది. గతంలో అంటువ్యాధుల సమయంలో అమలు చేసిన విధానాలను మళ్లీ కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్రాలను కేంద్రం కోరింది. ప్రస్తుతం ఆఫ్రికా దేశమైన డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో ఎబోలా తీవ్రస్థాయిలో వ్యాపిస్తోంది. అక్కడ అనేక కేసులు నమోదయ్యాయి. కాంగోతో పాటు ఉగాండా, కెన్యా వంటి పొరుగు దేశాలకు కూడా వైరస్ వ్యాపించినట్లు సమాచారం. వందలాది మంది అనుమానిత లక్షణాలతో వైద్య పర్యవేక్షణలో ఉన్నారు.

# రూపాయి పతనంపై ఆర్‌బిఐ దిద్దుబాటు

## అధికారులతో గవ్నర్ మల్హోత్రా మంతనాలు

ముంబయి, అక్షరకలం ప్రతినిధి

రూపాయి విలువను స్థిరీకరించడానికి, వడ్డీ రేట్ల పెంపుతో సహా అందుబాటులో ఉన్న అన్ని ప్రత్యామ్నాయ మార్గాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) పరిశీలిస్తోందని సంబంధిత అధికారులను ఉద్దేశించి 'బ్లూమ్‌బెర్గ్' గురువారం ఒక నివేదికలో వెల్లడించింది. రూపాయి పతనాన్ని అడ్డుకునేందుకు, తదుపరి కార్యాచరణపై చర్చించేందుకు గవర్నర్ సంజయ్ మల్హోత్రాతో సహా ఆర్‌బీఐ ఉన్నతాధికారులు వరుస అంతర్గత సమావేశాలు నిర్వహించినట్లు ఈ నివేదిక పేర్కొంది. గడిచిన బుధవారం నాటి ట్రేడింగ్‌లో రూపాయి అంతర్గతంగా 96.95 వద్ద రికార్డు స్థాయి కనిష్టానికి పడిపోయింది. ఆ తర్వాత కోలుకుని డాలర్‌తో పోలిస్తే 96.86 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లో డాలర్ ఇండెక్స్ బలంగా ఉండటం, ముడి చమురు ధరలు అధికంగా కొనసాగడంతో డాలర్లకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. ఈ పరిణామాల వల్లే రూపాయి విలువ చారిత్రక కనిష్ట స్థాయికి పడిపోయి, కొత్త ముగింపు రికార్డును నమోదు చేసింది. అయితే, గురువారం ఉదయం ట్రేడింగ్‌లో రూపాయి తన సర్వకాలిక కనిష్ట ముగింపు స్థాయి నుండి 41 పైసలు పుంజుకుని అమెరికా డాలర్‌తో పోలిస్తే 96.45కు చేరుకుంది. ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో డాలర్‌తో పోలిస్తే రూపాయి 96.25 వద్ద బలంగా ప్రారంభమై, ఆ తర్వాత స్వల్పంగా తగ్గి 96.45 వద్ద ట్రేడయ్యింది. బుధవారం నాటి ముగింపు ధర 96.86తో పోలిస్తే ఇది 41 పైసల రికవరీని సూచిస్తోంది.

# ఘనంగా సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

## కంచి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి రాక

## పుణ్యస్నానాలు ఆచరించిన మంత్రులు సురేఖ, శ్రీధర్ బాబు

కాళేశ్వరం, అక్షరకలం ప్రతినిధి

సరస్వతీ నది అంత్య పుష్కరాలు వైభవంగా ఆరంభమయ్యాయి. గురువారం ఉదయం కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీశంకర విజయేంద్ర సరస్వతి స్వామి, మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖ పుష్కరాలను ప్రారంభించారు. వీరంతా తొలుత పుష్కరస్నానం ఆచరించి ప్రారంభంచారు. పుష్కరాలకు వచ్చే భక్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి తొలిసారి అంత్య పుష్కరాలు నిర్వహిస్తోంది. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అసౌకర్యం కలగకుండా భారీ టెంట్లు, కూలర్లు సైతం ఏర్పాటు చేశారు. సరస్వతీ ఘాట్‌తోపాటు ప్రధాన ఘాట్ వద్ద స్నానాలు ఆచరించేవారు దుస్తులు మార్చుకొనేందుకు తాత్కాలిక గదులను 300కు పైగా ఏర్పాటు చేశారు. నదిలో లోతులోకి వెళ్లకుండా భద్రతా చర్యల్లో భాగంగా తాళ్లతో హద్దులు ఏర్పాటు చేశారు. జూన్ 1 వరకు ప్రతిరోజు సాయంత్రం హారతి ఉంటుంది. అంత్య పుష్కరాలకు భక్తులు పెద్దసంఖ్యలో వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారని అధికారులు చెబుతున్నారు. ప్రాణహిత, గోదావరి నదుల్లో అంతర్వాహినిగా సరస్వతి నది ప్రవహిస్తున్న ప్రాంతంగా కాళేశ్వరం ప్రసిద్ధి చెందింది. దేశంలో సరస్వతి నది ఉన్నది ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, రెండోది కాళేశ్వరంలోనే. అక్కడ కుంభమేళా నిర్వహించటం ఆనవాయితీ. కాగా, తెలంగాణలో తొలిసారి అంత్య పుష్కరాలకు సైతం ప్రాధాన్యమిచ్చి ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయటం విశేషం. ఆది పుష్కరాల్లో నది స్నానం ఆచరించటం.. పితృతర్పణాలు ఇవ్వడం ఎలా ఫలితాలొస్తాయో.. అంత్య పుష్కర సమయంలోనూ ఆయా కార్యక్రమాలతో అవే ఫలితాలుంటాయని పండితులు చెబుతున్నారు.--



# దేశం కోసం ప్రాణాలర్పించిన మహానేత రాజీవ్

## సాంకేతికతను దేశానికి పరిచయం చేసిన రాజీవ్

## రాజీవ్‌కు నివాళి అర్పించిన సిఎం రేవంత్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

దేశం కోసం ప్రాణాలర్పించిన మహా నాయకుడు రాజీవ్‌గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా సచివాలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి సీఎంతో పాటు కాంగ్రెస్ నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సాంకేతిక విప్లవాన్ని దేశానికి అందించిన గొప్ప దార్శనికుడు అని కొనియాడారు. 'కంప్యూటర్, ఐటీ, టెలికామ్‌లను దేశానికి తీసుకువచ్చింది ఆయనే. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు తెచ్చారు. రాహుల్‌గాంధీ కుటుంబం దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసింది. తెలంగాణ సమాజం సోనియాగాంధీ కుటుంబానికి ఎంతో రుణపడి ఉంది. సోనియా సాహసోపేత నిర్ణయంతోనే తెలంగాణ సాకారమైంది. మహిళా రిజర్వేషన్ల అమలు బిల్లులో మోదీ సర్కార్ కుయుక్తులు పన్నింది. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు డీలిమిటేషన్‌తో లింక్ పెట్టారు. ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి.. మహిళా బిల్లును ఎన్డీఏ ప్రభుత్వం మళ్లీ పార్లమెంట్‌లో పెట్టాలని సీఎం డిమాండ్ చేశారు. దేశంలో సాంకేతికతను తీసుకొచ్చిన గొప్ప దార్శనీకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు.



దేశంలో మహిళా రిజర్వేషన్లు తీసుకొచ్చారని తెలిపారు. సరళీకృత విధానాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన గొప్ప దార్శనీకుడు రాజీవ్ అని చెప్పు కొచ్చారు. సోనియా గాంధీ సాహసోపేత నిర్ణయంతోనే తెలంగాణ కల సాకారమైందని సీఎం అన్నారు. తెలంగాణకు గాంధీ కుటుంబంతో అవినాభావ సంబంధం ఉందన్నారు. అది కుటుంబ సంబంధం కంటే ఎక్కువని తెలిపారు. తెలంగాణ ఉన్నంత వరకు ప్రజలు గాంధీ కుటుంబాన్ని గుర్తు చేసుకుంటారని అన్నారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తితో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు తీసుకురావాలన్నారు. తక్షణమే ప్రత్యేక పార్లమెంటు



సమావేశాలు ఏర్పాటు చేసి లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఇండియా కూటమి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందన్నారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో రాజకీయాలు చేయాలనుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సీఎంతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు... రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు దానం నాగేందర్, అంజన్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ పర్యటన ముగించుకున్న ఢిల్లీకి ప్రధాని మోడీ

## విదేశీ ప్రతినిధులకు విలువైన కానుకలు అందచేత

న్యూఢిల్లీ అక్షరకలం ప్రతినిధి

ప్రధాని నరేంద్ర మోదీ ఐదు దేశాల పర్యటనను ముగించుకుని గురువారం భారత్‌కు చేరుకున్నారు. ఈ పర్యటనల నేపథ్యంలో మోదీ ఆయా దేశాల నేతలకు భారత సంస్కృతి ఉట్టిపడేలా పలు కానుకలు అందజేశారు. ఇటలీ అధ్యక్షుడికి పండిట్ భీమ్‌సేన్ జోషి, ఎంఎస్ సుబ్బలక్ష్మి పాటల సీడీలు కలిగిన మార్బుల్ ఇన్‌లే వర్క్ బాక్స్‌ను బహుమతిగా ఇచ్చారు. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీకి అస్సాంలో ఫేమస్ అయిన ముగా సిల్క్ శాలువాను బహుకరించారు. తెల్లని పాలరాయితో తయారుచేసిన ఈ బాక్స్‌పై లాపిస్ లాజులి, టర్కోయిస్, మాలకైట్, పగడం వంటి రాళ్లను అలంకరించారు. ఈ పె÷-టెటె లోపల భారత శాస్త్రీయ సంగీతంలోని ప్రముఖులైన పండిట్ భీమ్‌సేన్ జోషి, ఎంఎస్ సుబ్బలక్ష్మి పాడిన పాటల సీడీలు ఉన్నాయి. ఇక, మెలోనీకి.. అస్సాంలో 'గో÷-డలెన్ సిల్క్'గా గుర్తింపుపొందిన ముగా సిల్క్ శాలువాను బహుమతిగా ఇచ్చారు. మణిపుర్‌కు చెందిన శిరుయ్ లిలీ సిల్క్ స్కార్ఫ్‌ను కూడా గిఫ్ట్‌గా ఇచ్చారు. నెదర్లాండ్స్ ప్రధాని రాబ్ జెట్టెన్‌కి చేపల ఆకృతితో ఉన్న మధుబని పెయింటింగ్‌ను బహుమతిగా ప్రధాని మోదీ అందజేశారు. ఈ మధుబని పెయింటింగ్ అత్యంత ప్రాచీనమైనది. ఈ పెయింటింగ్ భౌగోళిక గుర్తింపు పొందింది. జానపద కళను ప్రతిబింబించే ఈ పెయింటింగ్‌లు.. భారత్, నేపాల్‌లోని మిథిలా ప్రాంతంలో ఉంటాయి. పండగలు, వివాహాలు, ఆచార వ్యవహారాలు తదితర శుభకార్యాలకు సూచికగా ఈ పెయింటింగ్స్ వేస్తారు. ఈ మధుబని పెయింటింగ్స్‌కు సంబంధించిన మూలాలు భారతీయ పురాణాలు, జానపద కథల్లో ఉన్నాయి. పువ్వులు, పక్షులు, చెట్లు, చేపల వంటి ఆకృతుల ద్వారా దేవతలు, ప్రకృతితోపాటు రోజువారీ జీవిత దృశ్యాల ఈ పెయింటింగ్స్‌లో కనిపిస్తాయి. నెదర్లాండ్స్ ప్రధానికి ఈ కానుక ఇవ్వడం ద్వారా భారతీయ సంస్కృతి, ముఖ్యంగా మిథిలా కళారూపాన్ని పరిచయం చేసినట్లు అయిందనే చర్చ సాగుతోంది.

# ఢిల్లీలో ఎండల తీవ్రత

## వడదెబ్బకు బెంగాల్ విద్యార్థి మృతి

న్యూఢిల్లీ

దేశ వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం 8 గంటల నుంచే భానుడు భగభగమంటున్నాడు. ఉదయం 10 గంటల తర్వాత బయటకు వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పగటి పూట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పైగా నమోదు అవుతున్నాయి. దేశ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో 45 డిగ్రీలను మించి ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఎండ వేడి తట్టుకోలేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. వడదెబ్బ కారణంగా ప్రాణాలు సైతం పోతున్నాయి. ఢిల్లీలో ఎండల తీవ్రత మరీ ఎక్కువగా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పైగా నమోదు అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఓ యువకుడు వడదెబ్బ కారణంగా ప్రాణాలు కోల్పోయాడు. ఆ వివరాల్లోకి వెళితే.. పశ్చిమ బెంగాల్‌కు చెందిన 24 ఏళ్ల ఓ విద్యార్థి ఢిల్లీలో చదువుకుంటున్నాడు. బుధవారం మధ్యాహ్నం అతడు వడదెబ్బకు గురై కుప్పకూలాడు. స్థానికులు అతడిని డాక్టర్ రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రిలో చేర్చారు. డాక్టర్లు బాధితుడి శరీర ఉష్ణోగ్రత 105 డిగ్రీల ఫారెన్ హీట్ ఉన్నట్లు గుర్తించారు. అతడి పరిస్థితి విషమంగా ఉండటంతో ఐసీయూలో ఉంచి చికిత్స అందించారు. అయితే, డాక్టర్ల ప్రయత్నాలు ఫలించలేదు. చికిత్స పొందుతూ అతడు ప్రాణాలు కోల్పోయాడు. ఎండాకాలం మొదలైన తర్వాత ఢిల్లీలో చోటుచేసుకున్న మొదటి వడదెబ్బ మరణం ఇదే కావటం గమనార్హం. ఈ విషయాన్ని వైద్యాధికారులు స్వయంగా వెల్లడించారు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. మధ్యాహ్నం వేళ అత్యవసర పనులు ఉంటే తప్ప బయటకు రాకూడదని హెచ్చరించారు. ఎండలోకి వెళ్లాల్సి వస్తే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

అక్షరకలం

# క్రీడలు శారీరక దృఢత్వంతోపాటు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

**... రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్**



రాయికల్ మే 22(అక్షర కలం): ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాయికల్ బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. బాలురకు వాలీబాల్, చెస్, షాట్‌పుట్, బాలికలకు ఖోఖో, చెస్, షాట్‌పుట్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని , స్నేహభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. పోలీస్ , ఆర్మీ ఉద్యోగాలకు చదువుతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యమన్నారు. మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమని తెలిపారు. ఎంపీఓ సుష్మ మాట్లాడుతూ క్రీడల్లో ముందుండే విద్యార్థులు చదువులోనూ రాణిస్తారని పేర్కొన్నారు. బాలుర విభాగంలో వాలీబాల్‌లో రామాజీపేట ప్రథమ, రాయికల్ ద్వితీయ స్థానం సాధించగా, చెస్‌లో మనీష్ ప్రథమ, అఖిలేష్ ద్వితీయ స్థానాలు పొందారు. షాట్‌పుట్‌లో రమేష్ ప్రథమ, ఉదయ్ ద్వితీయ స్థానాల్లో నిలిచారు. బాలికల విభాగంలో ఖోఖోలో అల్లీపూర్ ప్రథమ, రాయికల్ ద్వితీయ స్థానం సాధించాయి. చెస్‌లో చైత్ర ప్రథమ, శాన్వి ద్వితీయ స్థానాలు పొందగా, షాట్‌పుట్‌లో శశిప్రియ ప్రథమ, అర్చన ద్వితీయ స్థానాలు సాధించారు. విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు శ్రీధర్, రాకేష్ నాయక్, ఎస్‌జీఎఫ్ మండల కన్వీనర్ క్రిష్ణ ప్రసాద్, సీనియర్ ఉపాధ్యాయులు పొన్నం రమేష్, పీడీలు రాజగోపాల్, గంగాధర్,ప్రతాప్, రమేష్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**- రూ.4.02 కోట్లతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన**

**- తెల్దారుపల్లిలో రూ.9 కోట్లతో ప్రగతి పనులు**

**- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



ఏదులాపురం మున్సిపాలిటీ ప్రజల సంక్షేమంతో పాటు మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ 14వ వార్డు పరిధిలోని తెల్దారుపల్లి నుంచి రాముడు చెరువు మీదుగా ఖమ్మం-కోదాడ రహదారి వరకు రూ.4.02 కోట్ల వ్యయంతో చేపట్టనున్న 3.6 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెల్దారుపల్లి ప్రాంతంలో ఇప్పటికే రూ.9 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని, తాజా రోడ్డు నిర్మాణంతో స్థానికులకు రవాణా ఇబ్బందులు తొలగనున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల హామీలన్నింటినీ ప్రభుత్వం క్రమ పద్ధతిలో నెరవేరుస్తోందని.. ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు.

**- త్వరలోనే కొత్త ఆసరా పింఛన్లు..**

రాబోయే మంత్రివర్గ సమావేశంలో కొత్త ఆసరా పింఛన్ల మంజూరుపై కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు మంత్రి వెల్లడించారు. నిరుద్యోగ యువతకు ఇప్పటికే 72 వేల ఉద్యోగాలు కల్పించామని, రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయడంతో పాటు సన్నధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నామని వివరించారు. గురుకుల విద్యార్థుల డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలను 200 శాతం పెంచినట్లు గుర్తుచేశారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు ఇంటి స్థలాల పట్టాలను మంత్రి, కలెక్టర్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కమిషనర్ శ్రీనివాసరెడ్డి, పంచాయతీరాజ్ ఎస్‌ఈ వెంకట్‌రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# "ప్రధాని మోడీ, అమిత్ షా ఆర్ఎస్ఎస్ పై అనుచిత వాక్యాలు చేసిన రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి



**జగిత్యాల మే 21 (అక్షర కలం)**

భారత్ సురక్ష సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసీఎస్ రాజు మాట్లాడుతూ రాహుల్ గాంధీ తన నియోజకవర్గం రాయ్ బరేలి లో మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ అమిత్ షా మరియు ఆర్ ఎస్ ఎస్ లు ద్రోహులనీ మాట్లాడటం తెలివి తక్కువ తనానికి నిదర్శనమని, అంబేద్కర్ ను ఓడించిన చరిత్ర కాంగ్రెస్ దనీ, గాంధీ కుటుంబం తో సంబంధం లేకపోయినా గాంధీ పేరు చెప్పుకుంటే తప్ప రాజకీయాల్లో రాణించలేని అసమర్థుడు రాహుల్ అని, అంతర్జాతీయ పరిణామాలను గుర్తించకుండా పెట్రోల్ డీజిల్ గ్యాస్ ఆహార ఉత్పత్తుల ధరలు పెరుగుతాయని ప్రజలను భయభ్రాంతులకు గురి చేయటం తగదని, దేశమే తన కుటుంబం గా పనిచేస్తున్న త్యాగశీలి ప్రధాని మోడీ అని అన్నారు రాహుల్ ఆరోపించినట్లుగా ఎవరి సొమ్ములు ఆస్తులు అక్కరలేదని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా దేశ ప్రతిష్ఠని ఇనుమడింప చేస్తున్న ప్రధానిని దేశవ్యాప్తంగా ఓటమికి గురవుతూ నిరాశతో నీచ రాజకియాలకు పాల్పడడం సిగ్గుచేటని పేర్కొన్నారు.

# ఘనంగా స్వామివారి గిరి ప్రదక్షణ. ఆలయ ఈవో.కె.దామోదర్ రావు,

**అక్షర కలం / భద్రాచలం**



పునర్వసు నక్షత్ర వేడుకల్లో భాగంగా ఘనంగా స్వామివారి గిరిప్రదక్షిణ
భద్రాచలం,పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలోశ్రీసీతారామచంద్రస్వామి వారికి ప్రత్యేక అభిషేక పూజలు వైభవంగానిర్వహించారు. అనంతరం స్వామివారి గిరిప్రదక్షిణ కార్యక్రమం భక్తిశ్రద్ధల నడుమ ఘనంగాజరిగింది. ఈసందర్భంగాఆలయవేద పండితులువేదమంత్ర ోచ్ఛారణల మధ్యప్రత్యేక పూజలు నిర్వహించగా,భక్తులు పెద్ద సంఖ్యలోపాల్గొనిస్వామిఎ ారిఆశీస్సులుపొందారు. ఆలయఈవో,కె.దామోదర్ రావు,ఏఈవో.శ్రవణ్ కుమార్, ఆలయ అర్చకులు,వేద పండితులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఆలయం పరిసర ప్రాంతాలు,పట్టణ ప్రధాన వీధుల గుండా నిర్వహించిన గిరిప్రదక్షిణలో భక్తులుశ్రీసీతారామనామస్మరణలతో పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. జై శ్రీరాం నినాదాలతో భద్రాచలంఆలయప్రాంగణంమారుమోగింది. కార్యక్రమం అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలపంపిణీనిర్వహించారు. గిరిప్రదక్షిణకార్యక్రమాన్నివిజయవంతం చేసిన భక్తులకు దేవస్థానం అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. 3

# మహిళా సాధికారతకు మరో అడుగు

**నవాబ్‌పేట్, మే 21 (అక్షర కలం):**



మహిళల అభివృద్ధి, స్వయం ఉపాధి ప్రోత్సాహం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. నవాబ్‌పేట్ మండలంలోని దయపంతులపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళా సమైక్య భవనాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే మహిళలకు అందుబాటులో ఉండేలా అన్ని వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాలు మరింత బలోపేతం కావడానికి ఇలాంటి సమైక్య భవనాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో ముందుకు వచ్చి ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక, సామాజిక సాధికారత కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. గ్రామాభివృద్ధి, మహిళా సంక్షేమం కోసం అవసరమైన ప్రతి మౌలిక సదుపాయాన్ని కల్పించేందుకు తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ నాయకులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# భారత దేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతికి ఘన నివాళు లర్పించిన మైనార్టీ జిల్లా కార్యదర్శి మహమ్మద్ ఇబ్రహీం.

**అక్షర కలం / ఇల్లెందు.**



భారతదేశ మాజీ ప్రధాని కీర్తిశేషులు రాజీవ్ గాంధీ 35 వ వర్ధంతి సందర్భంగా గురువారం జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి మహమ్మద్ ఇబ్రహీం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఇబ్రహీం మాట్లాడుతూ నవభారత సాంకేతిక పితామహుడు రాజీవ్ గాంధీ వర్ధంతిని ప్రతి సంవత్సరం మే 21న నిర్వహిస్తామని ఆయన అన్నారు 1991 మే 21న తమిళనాడులోని పెరంబదూర్ లో జరిగిన ఒక దుర్ఘటకర దాడిలో ఆయన మరణించారని ఇబ్రహీం తెలిపారు. తమిళనాడులోని ఒక ప్రచార సభలో పాల్గొన్న రాజీవ్ గాంధీని ఉగ్రవాదులు నరహంతకుల చేతిలో హత్యకు గురయ్యారని భారత దేశంలో ఈ రోజున ఉగ్రవాద వ్యతిరేక దినంగా పాటిస్తామని ఆయన తెలిపారు.

# ఆధునిక భారత శిల్పికి ఘన నివాళి

**రాజీవ్ గాంధీ ఆశయాల సాధనే నిజమైన నివాళి : కాంగ్రెస్ నాయకులు**

**గండీడ్ . మే 21 .అక్షర కలం :**

గండీడ్ మండలంలోని వెన్నచేడ్ గ్రామంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు ఘనంగా నివాళులర్పించారు. దేశాన్ని ఆధునిక భారత దిశగా నడిపించిన దూరదృష్టి నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. గ్రామీణాభివృద్ధి, సాంకేతిక విప్లవం, యువతకు అవకాశాల కల్పనలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశ రాజకీయాల్లో యువతకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. సమాచార సాంకేతిక రంగానికి బలమైన పునాదులు వేసి, గ్రామీణ ప్రాంతాలకు అభివృద్ధి ఫలాలు చేరేలా కృషి చేశారని గుర్తు చేశారు. అణగారిన వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. దేశ సమైక్యత, అభివృద్ధి కోసం చివరి క్షణం వరకు కృషి చేసిన మహానేతగా ఆయనను స్మరించుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, లీగల్ అడ్వైజర్, మాజీ సర్పంచ్ గంగుల పుల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆశన్న గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ చిన్నయ్య, గండీడ్ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ పులిందర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నర్సింలు, వెన్నచేడ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివకృష్ణ, ప్రధాన కార్యదర్శి రాజేందర్, వార్డు సభ్యుడు ప్రవీణ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, శరణప్ప, ఉషన్న గౌడ్, ఇసాక్, సాయిలు, శేఖర్, నరేష్, వీరేంద్ర, వజ్రపతి, నందు, మాధవులు, కేశవులు, యశ్వంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# పట్టణంలో 20, 21 వ వార్డుల్లో పర్యటించిన ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణమిత్ర డానియల్.

**అక్షర కలం / ఇల్లెందు.**



ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణమిత్ర డానియల్ గురువారం పట్టణంలోని 20, 21 వ వార్డులో పర్యటించి ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల పరిస్థితులను పరిశీలించారు. 20 వార్డులో కౌన్సిలర్ ఎండి జాఫర్ ఆధ్వర్యంలో ను, 21 వ వార్డులో కౌన్సిలర్ నీలం రమేష్ ఆధ్వర్యంలో చైర్పర్సన్ కిరణమిత్ర డానియల్ ఇందిరమ్మ గృహాల పూర్వపరస్థితిని పరిశీలించారు. త్వరితగతిన పూర్తి చేసుకొని గృహప్రవేశాలు చేసుకోవాలన్నారు. పూర్తికాని అసంపూర్తిగా ఉన్న గృహాలను ఏదో విధంగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులను ఆమె కోరారు. జూన్ 2 నుండి రెండో విడతగా తమ తమ వార్డులలో మిగిలిపోయిన అర్హులైన ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల కు పిల్లలు మంజూరు చేయనున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు భానోత్ రవి నాయక్, హబీబ్,సయ్యద్, శెట్టి సునీత,సత్యమన్న, మురళి,ఆసిఫ్,నరసయ్య, యాకోబ్,, సరస్వతి, ఫయాజ్, తిరుమల లింగయ్య, సన్నాయిల సరస్వతి,మలిపెద్ది కమలాకర్, ఈసం నరసింహారావు, సంపత్, యాకూబ్,నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో వైభవంగా ప్రారంభమైన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ తొలి టైలరింగ్ శిక్షణ బ్యాచ్

**జోగులంబ గద్వాల జిల్లా అక్షర కలం ప్రతినిధి**



గ్రామీణ మహిళలు నైపుణ్యాభివృద్ధి ద్వారా ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేందుకు ఆర్ఎస్ఈటిఐ శిక్షణలు ఎంతో దోహదపడతాయని యూబీఐ-ఆర్ఎస్ఈటిఐ డైరెక్టర్ డి.ఎమ్.శ్రీనివాస్ నాయక్ అన్నారు. గురువారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా 31 రోజుల ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ మహిళలు నైపుణ్యాభివృద్ధి ద్వారా ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేందుకు ఆర్సెఈటిఐ శిక్షణలు ఎంతో దోహదపడుతున్నాయని అన్నారు. శిక్షణ అనంతరం మహిళలు స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించేందుకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పించేందుకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఉద్యోగాలు వెతికే స్థాయి నుండి ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని శిక్షణార్థులను ప్రోత్సహించారు. తొలి బ్యాచ్‌లో 30 మంది గ్రామీణ మహిళలకు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. 31 రోజుల పాటు జరిగే ఈ శిక్షణలో ప్రొఫెషనల్ టైలరింగ్‌తో పాటు వ్యాపార నిర్వహణ,స్వయం ఉపాధి అవకాశాలపై సమగ్ర అవగాహన కల్పిస్తామన్నారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు భారత ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ధృవీకరించిన సర్టిఫికెట్లు అందజేయబడతాయని అన్నారు. జిల్లాలో ఇప్పటికే ఆర్‌సెటి శిక్షణల ద్వారా అనేక మంది యువతీ యువకులు విజయవంతమైన స్వయం ఉపాధిదారులుగా నిలిచారని పేర్కొన్నారు. శిక్షణార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో శిక్షణను పూర్తి చేసి ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎల్.శ్రీనివాసరావు,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నుషిత,జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్,జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎన్. చరణ్,అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. శ్రీనివాసులు, డీపీఎం సలోమి,తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంనగర్‌లో రెండు బెల్ట్ షాపులపై టాస్క్‌ఫోర్స్, చిన్నకోడూరు పోలీసుల సంయుక్త దాడి: 46 లీటర్ల మద్యం స్వాధీనం

**నిబంధనలకు విరుద్ధంగా కిరాణా షాపుల్లో మద్యం విక్రయాలు**

**షాపుల వద్దే కూర్చోబెట్టి మద్యం తాగిస్తూ, న్యూసెన్స్ (అల్లరి) సృష్టిస్తున్న నిర్వాహకులు .. ఎస్సై చంద్రమోహన్**

**అక్షర కలం సిద్దిపేట మే 21:**

చిన్నకోడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇబ్రహీంనగర్ గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా,అక్రమంగా నడుపుతున్న అనధికారిక మద్యం విక్రయ కేంద్రాలు టాస్క్‌ఫోర్స్ మరియు స్థానిక చిన్నకోడూరు పోలీసులు సంయుక్తంగా మెరుపు దాడులు నిర్వహించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇబ్రహీంనగర్ గ్రామంలోని కొన్ని కిరాణా షాపుల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం అందింది. అంతేకాకుండా, సదరు షాపుల నిర్వాహకులు మద్యం కొనుగోలు చేసిన వారికి షాపుల వద్దే కూర్చోబెట్టి తాగడానికి అనుమతి ఇస్తున్నారని, న్యూసెన్స్ చేస్తున్నారని సమాచారంతో టాస్క్‌ఫోర్స్ బృందం, చిన్నకోడూరు పోలీసులు కలిసి సదరు దుకాణాలపై దాడులు జరిపారు. ఈ దాడుల్లో ఇబ్రహీంనగర్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు అక్రమంగా మద్యం విక్రయిస్తూ పట్టుబడ్డారు. వారిపై కేసులు నమోదు చేసి, వారి వద్ద నుండి భారీగా అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు:గౌరిశెట్టి శ్రీనివాస్ (42): ఇతని వద్ద నుండి 20.41 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం.
పంతం లక్ష్మణ్ (49): ఇతని వద్ద నుండి 25.5 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం. ఈ ఘటనపై కేసు నమోదు చేసి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు చిన్నకోడూరు సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) చంద్రమోహన్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి అక్రమ బెల్ట్ షాపులు నిర్వహించినా, షాపుల వద్ద కూర్చోబెట్టి మద్యం తాగిస్తూ న్యూసెన్స్ సృష్టించినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. మీ ప్రాంతంలో ఏదైనా అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లయితే వెంటనే ట్రాన్స్పర్స్ నెంబర్ 8712667447 కు కాల్ చేసి సమాచారం అందించగలరని ,మీ వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# ట్రంప్ అధికారాలకు కత్తెర

**ప్రపంచం అతలాకుతలం అవుతున్నా..తనకేమీ పట్టనట్టు ట్రంప్ మహాశయుడు ఫిడేల్ వాయిస్తున్నాడు. యుద్ధం ..యుద్ధం అంటూ కలవరిస్తున్నారు. ఇరాన్‌పై దాడులు తప్పవని హెచ్చరిస్తున్నాడు. అయితే పశ్చిమాసియా యుద్ధానికి సంబంధించి తాజాగా తీవ్ర ఉత్కంఠ పరిణామాలు చకచకా చోటుచేసుకున్నాయి. ప్రస్తుతం తెరవెనక సాగుతున్న చర్చల్లో ఒప్పందం కుదరకుంటే... 2-3 రోజుల్లోనే.. లేదంటే వచ్చే వారం ఆరంభంలో తాము ఇరాన్‌పై దాడులతో విరుచుకుపడతామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. దీంతో మరోమారు ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఇప్పటికే అమెరికా సహా అన్ని దేశాలు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నా ట్రంప్ మాత్రం పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇరాన్‌పై ఆయన దూకుడు ప్రవర్తనకు అమెరికా సెనెట్ కళ్ళెం వేసింది. అధ్యక్షుడి యుద్ధ అధికారాలను పరిమితం చేసే తీర్మానానికి తాజాగా ఆమోదం లభించింది. దీంతో అయినా ట్రంప్ దూకుడు ఆగతుందా అన్నది చూడాలి. ఇకపోతే ఇరాన్‌తో భారీస్థాయిలో చర్చలు జరుగుతున్నాయని, అవి సఫలమై.. మా దాడి ప్రణాళిక శాశ్వతంగా అటకెక్కుతుందని ఆశిస్తున్నా అంటూ ట్రంప్ తాజాగా వెల్లడించాక ఈ తీర్మనం వచ్చింది.**

టెహ్రాన్ చేతికి అణ్వాయుధాలు దక్కకుండా ఉండే ఒప్పందం మాకు ఆమోదయోగ్యమవుతుందని శ్వేతసౌధంలో విలేకర్లతో మాట్లాడుతూ ట్రంప్ పేర్కొన్నారు. ఒకవేళ ఒప్పందం కుదరకపోతే ఇరాన్‌పై భారీ స్థాయిలో వెంటనే దాడులు చేసేందుకు సన్నద్ధంగా ఉండాలని తమ అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. మంగళవారమే భారీ స్థాయిలో దాడులు జరపాలనుకున్నట్లు ట్రంప్ వెల్లడించారు. అయితే అరబ్ దేశాల నేతల విజ్ఞప్తి మేరకు చివరి నిమిషాల్లో ఆ ప్రణాళికను తాత్కాలికంగా పక్కనపెట్టానన్నారు. టెహ్రాన్‌తో చర్చలు సీరియస్‌గా సాగుతున్నాయని, అందరికీ ఆమోదయోగ్యమైన ఒప్పందం కుదిరే అవకాశాలు ఉండటం వల్లే దాడుల నిర్ణయాన్ని ప్రస్తుతానికి ఉపసంహరించుకున్నామని తెలిపారు. ఈ క్రమంలో ట్రంప్ వ్యవహాఇర శైలి చూస్తుంటే ఆయన దేనికైనా తెగిస్తాడని అనుకోవాలి. ఇకపోతే ఇరాన్ కూడా గట్టిగానే సమాధ్రానం ఇస్తోంది. అమెరికా–ఇజ్రాయెల్ మళ్లీ దాడులు చేస్తే.. తాము



యుద్ధరంగంలో కొత్త సాధనాలతో, సరికొత్త విధానాల్లో విరుచుకుపడతామని ఇరాన్ హెచ్చరించింది. తమను దిగ్బంధించడం, ఓడించడం ఎవరికీ సాధ్యం కాదని పేర్కొంది. టెహ్రాన్‌లోని వాలియాస్ స్క్వేర్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో ఆ దేశ సైన్యాధికారి బ్రిగేడియర్ జనరల్ మహమ్మద్ అక్రమినియా ఈ వ్యాఖ్యలు చేశారు. తమ సాయుధ దళాలు గతంలో కంటే ఇప్పుడు మరింత బలంగా, సన్నద్ధంగా ఉన్నాయని ఇరాన్ పేర్కొంది. సైన్యం ట్రిగ్గర్‌పై వేలు పెట్టి సిద్ధంగా ఉందని హెచ్చరించింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహులను హతమారిస్తే.. 58 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.560 కోట్లు) బహుమతిగా ఇస్తామని ఇరాన్ త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ మేరకు 'ఇస్లామిక్ రిపబ్లిక్ భద్రతా దళాల ప్రతిచర్య' పేరిట బిల్లును సిద్ధం చేస్తున్నట్లు ఇరాన్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ ఛైర్మన్ ఇబ్రహీమ్ అజీజ్ తెలిపారు. దీనిపై త్వరలోనే పార్లమెంటులో ఓటింగ్ నిర్వహిస్తామన్నారు. తమ దేశంలోని బరకాహ్ అణు విద్యుత్కేంద్రంపై ఇటీవల దాడి చేసిన డ్రోన్లు ఇరాక్ భూభాగం నుంచి దూసుకొచ్చాయని యూఏఈ రక్షణ శాఖ మంగళవారం వెల్లడించింది. ఇరాన్ మద్దతున్న షియా మిలీషియాలు వాటిని ప్రయోగించి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయెల్ ఇటీవల చేసిన దాడులు పర్యావరణానికి హానికరంగా మారి, జీవ వైవిధ్యాన్ని దెబ్బతీస్తున్నాయని ఆందోళన వ్యక్తమవుతోంది. ఇరాన్ ఆయిల్ ర్గి÷నైరీపై జరిగిన ఓ దాడితో సముద్ర జలాల్లోకి చమురు చేరి.. అలల ద్వారా పర్షియన్ గల్ఫ్‌లోని శిద్వార్ దీవిపైకి కొట్టుకొచ్చింది. అది జనావాసాల్లేని దీవి. వన్యప్రాణులు చాలానే ఉన్నాయి. చమురు వ్యాప్తితో వాటి మనుగడకు సమస్యలు తలెత్తుతున్నాయి. ఇవన్నీ ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నాయి. అమెరికా దూకుడు తగ్గకుంటే ప్రపంచంలో ఆర్థిక, ఆహార సంక్షోభం తీవ్రం కానుంది. ఇప్పటికే గల్ఫ్ దేశాలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నాయి. ఇది మరింత తీవ్రం అయ్యే ప్రమాదం ఉంటి. ఖతార్ లాంటి దేశాల్లో ఆహార కొరత తీవ్రంగా ఉంది. వారి వ్యాపారాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో శాంతి చర్చలకు ప్రపంచ దేశాలు ఒత్తిడి చేయాల్సిన అవసరం ఉంది.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

## చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన ఏఎంసి చైర్మన్ మీసం మహేందర్ యాదవ్

**అక్షర కలం సిద్దిపేట మే 21:**

చిన్నకోదూరు మండల కేంద్రంలోనీ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏఎంసి చైర్మన్ మీసం మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాలా వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ అతిచిన్న వయసులో ప్రధాన మంత్రి పదవి అలంకరించిన రాజీవ్ గాంధీ దేశనీకి శాస్త్ర సాంకేతిక, రంగాన్ని దేశానికి పరిచయం చేసినా గొప్ప మహనీయుడు రాజీవ్ గాంధీ అన్నారు అంతేకాకుండా ప్రజస్వామ్య దేశంలో 18 సంవత్సరాలకే ఓట్ హక్కు కల్పించినా గొప్ప దర్శనికుడు రాజీవ్ గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ బుస్సా రాజశేఖర్, డైరెక్టర్లు వినోద్, రాజ వర్ధన్ రెడ్డి, మైపాల్ రెడ్డి, తాళ్లపల్లి రాజు, కరుణాకర్, నాగరాజు ఆత్మ కమిటీ డైరెక్టర్ ఉడుత ప్రశాంత్ కాంగ్రెస్ పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ సంద బోయిన పరుశురాం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొమ్ము ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు ఉడుత జయంత్ యూత్ కాంగ్రెస్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, అంతగిరి శేఖర్, గ్రామ శాఖ అధ్యక్షులు, కొమ్ము ఎల్లయ్య, గొట్టిపర్తి చందు, బర్ల స్వామి, వార్డ్ మెంబర్ రాకేష్, రవి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, అధికారులు ఏ వో జయంత్ కుమార్ రైతులు మేకల ఎల్లయ్య, జీల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే పొద్దు తిరుగుడు కొనుగోలు లో జాప్యం

**అక్షర కలం సిద్దిపేట మే 21:**

ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు ఈ రోజు చిన్నకోదూరు మండల కేంద్రంలో ఏఎంసి చైర్మన్ మీసం మహేందర్ ఆధ్వర్యంలో రైతులకు జనుము విత్తనాలు పంపిణి చేశారన్నారు.ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ మీసం మహేందర్ మాట్లాడుతూ రైతులు అందరూ ఇట్టి సబ్సిడీ విత్తనలను సద్వినియోగం చేసుకొని పంట పొలాల్లో విత్తుకొని మంచి దిగుబడి వచ్చే విధంగా



చూసుకోవాలన్నారు. అంతేకాకుండ గత నెలరోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా పొద్దుతిరుగుడు కొనుగోలులో విషయంలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే పంట కొనుగోలులో జాప్యం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి పొద్దు తిరుగుడు పంట కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వనికి అనుమతులు జారీ చేసి రైతులను ఆదుకోవాలన్నారు లేని పక్షంలో రైతుల తరుపున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని కేంద్ర ప్రభుత్వన్నీ హెచ్చరించరు.

అనంతరం చిన్నకోదూర్ మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగానివాళు లర్పించారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ బుస్సా రాజశేఖర్, డైరెక్టర్లు వినోద్, రాజ వర్ధన్ రెడ్డి, మైపాల్ రెడ్డి, తాళ్లపల్లి రాజు, కరుణాకర్, నాగరాజు ఆత్మ కమిటీ డైరెక్టర్ ఉడుత ప్రశాంత్ కాంగ్రెస్ పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ సంద బోయిన పరుశురాం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొమ్ము ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు ఉడుత జయంత్ యూత్ కాంగ్రెస్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, అంతగిరి శేఖర్, గ్రామ శాఖ అధ్యక్షులు, కొమ్ము ఎల్లయ్య, గొట్టిపర్తి చందు, బర్ల స్వామి, వార్డ్ మెంబర్ రాకేష్, రవి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, అధికారులు ఏవో జయంత్ కుమార్, రైతులు మేకల ఎల్లయ్య, జీల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఒకే కడుపున పుట్టిన ఇద్దరు కొడుకులు దేశ సరిహద్దుల్లో

### ఒకే కుటుంబం నుండి దేశ సేవకు ఇద్దరు రక్షణ సోదరులు

**అక్షర కలం సిద్దిపేట మే 21:**







కన్నతండ్రి కన్న కల... గడప దాటని ఆర్థిక ఇబ్బందులు... చేతిలో చిల్లిగవ్వ లేకపోయినా గుండె నిండా దేశభక్తి... ఇవే ఆ ఇద్దరు అన్నదమ్ములను దేశాన్ని కాపాడే సైనికులుగా మార్చాయి. సిద్దిపేట జిల్లా నంగునూరు గ్రామానికి చెందిన కీర్తి సాయి రామ్, కీర్తి చందు అనే ఇద్దరు సోదరులు ఒకే కుటుంబం నుండి రక్షణ రంగంలోకి ఎంపికై నేడు దేశవ్యాప్తంగా అభినందనలు అందుకుంటున్నారు.తండ్రి ఆశయమే ఊపిరిగా సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన దివంగత కీర్తి వెంకట నారాయణ, విజయ దంపతుల కుమారులు సాయి రామ్, చందు. తమ పిల్లలు గౌరవప్రదమైన యూనిఫాం ధరించి దేశానికి సేవ చేయాలనేది ఆ తండ్రి ఆశయం. ఆయన అకాల మరణం తర్వాత కుటుంబంలో ఎన్నో కష్టాలు ఎదురైనప్పటికీ, తల్లి విజయ కొడుకులకు అండగా నిలిచింది. నంగునూరులోని మామూలు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న ఈ అన్నదమ్ములు, చదువుకుంటూనే తమ కుటుంబ వస్త్ర దుకాణం "న్యూ ఏజ్ మెన్స్ వేర్" లో సేల్స్‌పర్సన్‌లుగా పనిచేసి ఇంటికి ఆసరాగా నిలిచారు. సరిహద్దు కాపలాదారుడు కీర్తి సాయి రామ్ పెద్ద కుమారుడు కీర్తి సాయి రామ్ కష్టాలను చూసి వెనకడుగు వేయలేదు. తండ్రి కలని గుండెల్లో నింపుకుని కఠినంగా శ్రమించి 2021లో బీఎస్ఎఫ్ లో కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. జార్ఖండ్‌లో శిక్షణ పూర్తి చేసుకుని, మూడేళ్ల పాటు గుజరాత్ సరిహద్దుల్లో విధులు నిర్వహించాడు. ప్రస్తుతం అత్యంత సున్నితమైన పశ్చిమ బెంగాల్‌లోని భారత్–బంగ్లాదేశ్ సరిహద్దు (కదంతల, సిలిగురి) వద్ద దేశ రక్షణలో పహారా కాస్తున్నాడు.అన్న బాటలోనే తమ్ముడు కీర్తి చందు అన్న సాధించిన విజయం తమ్ముడు కీర్తి చందుకు స్ఫూర్తినిచ్చింది. అన్న మార్గదర్శకత్వంలో, హైదరాబాద్‌లో ఫిజికల్ ట్రైనింగ్ తీసుకుని కఠినమైన పరీక్షల్లో నెగ్గాడు. ఈ ఏడాది (2025) లో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ లో కానిస్టేబుల్‌గా ఎంపికై, అమేథీలో శిక్షణ ముగించుకున్నాడు. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో, అత్యంత ప్రమాదకరమైన "యాంటీ నక్సల్ ఏరియా ఆపరేషన్స్ ఏ ఎన్ ఓ లో చందు గర్వంగా సేవలు అందిస్తున్నాడు.మేము ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈ స్థాయికి వచ్చాం. మా ఎదుగుదలకు కారణమైన మా ఉపాధ్యాయులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం" అని ఈ రక్షణ సోదరులు గర్వంగా చెబుతున్నారు.ఒకే కడుపున పుట్టిన ఇద్దరు కొడుకులు దేశ సరిహద్దుల్లో, అంతర్గత రక్షణలో తుపాకులు పట్టి దేశాన్ని కాపాడుతుంటే, ఆ తల్లి కళ్లల్లో ఆనందబాష్పాలు రాలాయి. కష్టాలను జయించి, దేశ సేవలో తరిస్తున్న ఈ 'కీర్తి' సోదరుల ప్రయాణం నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకం.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి గౌడ బిడ్డకు లైసెన్స్ ఇవ్వాలి

### ముస్కీర్ పర్శరాములు గౌడ్ సిద్దిపేట జిల్లా జైగౌడ జనరల్ సెక్రటరీ

**అక్షర కలం సిద్దిపేట మే 21 :**

సిద్దిపేట జిల్లా జనరల్ సెక్రటరీ పర్శరాములు గౌడ్ మాట్లాడుతూ జూన్ 2న తెలంగాణ వ్యాప్తంగా కొత్త పెన్షన్లు మంజూరు చేస్తున్న సందర్భంగా గౌడ కులానికి చెందిన ప్రతి యువకుడికి గౌడ కుల ధృవీకరణ పత్రాన్ని ఆధారంగా తీసుకొని లైసెన్స్‌లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గౌడ బిడ్డ




పుట్టుకతోనే వృత్తితో అనుబంధం కలిగి ఉంటాడని, తాటిచెట్లు ఎక్కిన వారికే కాకుండా గౌడ కుల సర్టిఫికెట్ ఉన్న ప్రతి ఒక్కరికీ లైసెన్స్ ఇవ్వాలని కోరారు.అలాగే 50 సంవత్సరాలు దాటిన లైసెన్స్ లేని గౌడలకు ప్రత్యేకంగా పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఎన్నో సంవత్సరాలుగా గౌడ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం గుర్తించి, వారి అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. సిద్దిపేట జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలో గౌడ కమ్యూనిటీ హాల్‌లు, గౌడ విద్యార్థుల కోసం హాస్టల్ భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. గౌడ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, ఆర్థికంగా బలోపేతం చేసే సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాలని కోరారు.గౌడ సమాజ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, గౌడల హక్కులు మరియు గౌరవాన్ని కాపాడే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## జిల్లాలో విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత .. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల మే 21 (అక్షర కలం)**

చలిగల్‌లో ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం స్థలాన్ని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, డైరెక్టర్ జనరల్ వాలంతరి అనితతో కలిసి పరిశీలించారు. ఈ




సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ మేరకు చల్ గల్ లో ఏర్పాటు చేయబోయే పాఠశాల నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలు, విద్యార్థులకు కల్పించాల్సిన మౌలిక వసతులు, భవన నిర్మాణం, రహదారి సౌకర్యాలు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే విధంగా అన్ని వసతులతో ఆధునిక పాఠశాల నిర్మాణం చేపట్టాలని సంబంధిత



అధికారులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం యంగ్ ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ మేరకు ఈరోజు స్థల పరిశీలన చేయడం జరిగిందని చేపట్టనున్న పాఠశాల నిర్మాణానికి అవసరమైన అన్ని సదుపాయాలను సమగ్రంగా ప్రణాళికాబద్ధంగా అమలు చేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, జగిత్యాల రూరల్ తహసీల్దార్ హకీమ్, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట



# ఆఫ్ఘనిస్తాన్ వన్డే సిరీస్‌కు భారత జట్టు ప్రకటన

### జట్టులోకి హర్ష్ దూబె, గుర్నూర్ బ్రార్, ప్రిన్స్ యాదవ్

ఐపీఎల్ 2026 ఫీవర్ ముగిసేలోపే టీమ్ఇండియా మళ్లీ ఇంటర్నేషనల్ క్రికెట్ మోడ్‌లోకి ఎంటర్ కానుంది. మే 31న ఐపీఎల్ ఫైనల్‌తో మెగా టోర్నీ ముగియనుండగా.. వెంటనే జూన్‌లో అఫ్గానిస్థాన్‌తో కీలక సిరీస్‌కు భారత్ సిద్ధమవుతోంది. స్వదేశంలో జరగనున్న ఈ సిరీస్‌లో ఒక టెస్టు, మూడు వన్డేలు ఉండనున్నాయి. ఈ టూర్ కోసం భారత సీనియర్ సెలక్షన్ కమిటీ తాజాగా జట్లను ప్రకటించింది. ఈసారి జట్టులో యువ ఆటగాళ్లకు పెద్దపీట వేయడం విశేషం. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కారణంగా విశ్రాంతి ఇచ్చారు. మరోవైపు వన్డే జట్టులో రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యలకు చోటు దక్కినా.. వారి ఎంపిక ఫిట్‌నెస్ క్లియరెన్స్‌పై ఆధారపడి ఉంటుందని సెలెక్టర్లు స్పష్టం చేశారు. చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ మాట్లాడుతూ.. మహ్మద్ షమి విషయంపై సెలక్షన్ కమిటీ చర్చించలేదని తెలిపారు. ఈ సిరీస్‌లో యువ క్రికెటర్లకు భారీ అవకాశం దక్కింది. హర్ష్ దూబె, గుర్నూర్ బ్రార్, ప్రిన్స్ యాదవ్ తొలిసారిగా భారత జట్టులో స్థానం సంపాదించారు. ముఖ్యంగా ప్రిన్స్ యాదవ్ వన్డే జట్టులోనే చోటు దక్కించుకోవడం ఆసక్తికరంగా మారింది. టెస్టు జట్టుకు యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేశారు. వైస్ కెప్టెన్‌గా కేఎల్ రాహుల్ వ్యవహరించనున్నాడు. యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్, రిషభ్ పంత్, దేవ్‌దత్ పడిక్కల్ వంటి యువ ఆటగాళ్లతో జట్టు బలంగా కనిపిస్తోంది. బౌలింగ్ విభాగంలో మహ్మద్ సిరాజ్, కుల్‌దీప్ యాదవ్ కీలక బాధ్యతలు తీసుకోనున్నారు. వన్డే జట్టులో మాత్రం అనుభవం-యువత కలయిక కనిపిస్తోంది. కెప్టెన్‌గా మళ్లీ శుభ్‌మన్ గిల్‌కే బాధ్యతలు అప్పగించగా.. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, శ్రేయస్ అయ్యర్ వంటి సీనియర్ బ్యాటర్లు జట్టుకు బలం కానున్నారు. ఇషాన్ కిషన్ తిరిగి వన్డే సెటప్‌లో చోటు సంపాదించగా.. అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ వంటి పేసర్లు అఫ్గాన్ బ్యాటర్లకు సవాల్ విసరనున్నారు.

అఫ్గాన్‌తో ఏకైక టెస్టుకు భారత జట్టు..

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ (వైస్ కెప్టెన్), సాయి సుదర్శన్, రిషభ్ పంత్, దేవ్‌దత్ పడిక్కల్, వాషింగ్టన్ సుందర్, మహ్మద్ సిరాజ్, కుల్‌దీప్ యాదవ్, నితీష్ కుమార్ రెడ్డి, మానవ్ సుతార్, ప్రసిద్ధ్ కృష్ణ, గుర్నూర్ బ్రార్, ధ్రువ్ జురెల్, హర్ష్ దూబె.

# పంత్ కెరీర్ ముగిసినట్లేనా..?




ఐపీఎల్ 2026 ముగియక ముందే భారత క్రికెట్‌లో మరో భారీ ట్విస్ట్ చోటుచేసుకుంది. ఆఫ్ఘనిస్తాన్‌తో జూన్ 6 నుంచి ప్రారంభమయ్యే ఏకైక టెస్టు కోసం బీసీసీఐ ప్రకటించిన జట్టులో అత్యంత హాట్ టాపిక్‌గా మారింది రిషబ్ పంత్ డిమోషన్. టీమ్ఇండియా భవిష్యత్ నాయకుల్లో ఒకడిగా భావించిన పంత్‌ను టెస్టు వైస్ కెప్టెన్సీ నుంచి తప్పిస్తూ.. అనుభవజ్ఞుడు కేఎల్ రాహుల్‌కు ఆ బాధ్యతలు అప్పగించారు. ఈ నిర్ణయం ఇప్పుడు భారత క్రికెట్ వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీసింది. రోహిత్ శర్మ టెస్టులకు వీడ్కోలు పలికిన తర్వాత భారత జట్టులో నాయకత్వ మార్పులు వేగంగా జరిగాయి. యువ బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌ను టెస్టు కెప్టెన్‌గా ఎంపిక చేసిన సెలెక్టర్లు.. అప్పట్లో రిషబ్ పంత్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించారు. కానీ ఇప్పుడు కేవలం కొద్ది కాలంలోనే పంత్ నుంచి ఆ బాధ్యతలను తీసేసి, కేఎల్ రాహుల్‌కు అప్పగించడం గమనార్హం. జూన్ 6 నుంచి ముల్లన్‌పూర్ వేదికగా ప్రారంభమయ్యే ఈ టెస్టులో శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా జట్టును నడిపించనున్నాడు. అతనికి డిప్యూటీగా కేఎల్ రాహుల్ వ్యవహరించనున్నాడు. ఈ మార్పుతో టీమ్ఇండియా మేనేజ్‌మెంట్ భవిష్యత్ నాయకత్వంపై స్పష్టమైన సంకేతాలు ఇచ్చిందని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. రిషబ్ పంత్‌ను వైస్ కెప్టెన్సీ నుంచి తొలగించడం ఒక్కసారిగా తీసుకున్న నిర్ణయం కాదని తెలుస్తోంది. దీనికి పలు కారణాలు ఉన్నాయని బీసీసీఐ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా కెప్టెన్సీ ఒత్తిడి అతని సహజమైన దూకుడు బ్యాటింగ్‌ను ప్రభావితం చేస్తోందనే అభిప్రాయం సెలెక్టర్లలో బలపడిందని సమాచారం. ఐపీఎల్ 2026లో లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్‌గా పంత్ ప్రదర్శన తీవ్ర విమర్శలకు గురైంది. బ్యాటింగ్‌లోనూ అతను ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. కీలక మ్యాచ్‌ల్లో తీసుకున్న నిర్ణయాలు కూడా ప్రశ్నార్థకంగా మారాయి. దీంతో నాయకత్వ బాధ్యతల కంటే అతను పూర్తిగా బ్యాటింగ్‌పైనే దృష్టి పెట్టాలని బోర్డు భావించినట్లు తెలుస్తోంది. అంతేకాదు.. గతంలో దక్షిణాఫ్రికా టెస్టు సిరీస్‌లో శుభ్‌మన్ గిల్ మైదానం వెలుపల ఉన్న సమయంలో పంత్ తాత్కాలిక కెప్టెన్‌గా వ్యవహరించాడు. అయితే ఆ సమయంలో అతని ఫీల్డ్ సెట్టింగ్స్, బౌలింగ్ మార్పులు టీమ్ మేనేజ్‌మెంట్‌ను పెద్దగా ఆకట్టుకోలేదని సమాచారం. రిషబ్ పంత్ అంటే భారత అభిమానులకు వెంటనే గుర్తొచ్చేది గబ్బా హీరోయిక్స్. ఒంటరిగా మ్యాచ్‌ను తిప్పేసే దూకుడు. ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆడినప్పుడు పంత్ అత్యంత ప్రమాదకరమైన మ్యాచ్ విన్నర్‌గా మారతాడని బీసీసీఐ నమ్ముతోంది. అందుకే ఇప్పుడు అతనిపై ఉన్న నాయకత్వ భారం తగ్గించి, పూర్తిగా వికెట్ కీపర్-బ్యాటర్ పాత్రకే పరిమితం చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి సీనియర్ దిగ్గజాలు క్రమంగా టెస్టు జట్టుకు దూరమవుతున్న నేపథ్యంలో ఇప్పుడు అనుభవజ్ఞుల కొరత స్పష్టంగా కనిపిస్తోంది. ఇలాంటి సమయంలో కేఎల్ రాహుల్ జట్టులో అత్యంత అనుభవం ఉన్న ఆటగాళ్లలో ఒకడిగా నిలిచాడు. రాహుల్ ఇప్పటికే భారత జట్టుకు మూడు టెస్టుల్లో కెప్టెన్‌గా వ్యవహరించాడు. 2022లో జోహన్నెస్‌బర్గ్‌లో దక్షిణాఫ్రికాపై భారత్‌ను నడిపించడంతో పాటు.. బంగ్లాదేశ్ పర్యటనలో కూడా నాయకత్వ బాధ్యతలు చేపట్టాడు. ప్రశాంత స్వభావం, క్లిష్ట పరిస్థితుల్లో స్థిరంగా ఆలోచించే తీరు అతనికి ప్లస్ పాయింట్‌గా మారాయి. అందుకే యువ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు సరైన సపోర్ట్‌గా రాహుల్‌ను సెలెక్టర్లు ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. రిషబ్ పంత్‌కు ఎదురైన ఎదురుదెబ్బ కేవలం టెస్టులకే పరిమితం కాలేదు. అతను ఇప్పటికే టీ20 సెటప్‌కు దూరమయ్యాడు. ఇప్పుడు ఆఫ్ఘనిస్తాన్‌తో జరగనున్న మూడు వన్డేల సిరీస్‌కు కూడా అతనికి చోటు దక్కలేదు. దీంతో మూడు ఫార్మాట్లలోనూ తన స్థానాన్ని నిలబెట్టుకోవడానికి పంత్ ఇప్పుడు భారీగా పరుగులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దేశీయ క్రికెట్, రాబోయే సిరీస్‌లలో తన బ్యాట్‌తోనే సమాధానం చెప్పాల్సిన ఒత్తిడి ఇప్పుడు పంత్‌పై స్పష్టంగా కనిపిస్తోంది.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA



# బాలల చిత్రంగా సమ్మర్ హాలిడేస్




ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై 'సమ్మర్ హాలిడేస్' అనే బాలల చిత్రం రాబోతోంది. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసే అందమైన కథతో దర్శకుడు శ్రీకర్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. మాస్టర్ రోహన్, మాస్టర్ అరుణ్, 'మన శంకర వరప్రసాద్ గారు' మూవీ ఫేమ్ బేబి ఖుషి కీలక పాత్రలు పోషిస్తున్నారు. మంగళవారం ఖుషి పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం నుంచి బర్త్ డే పోస్టర్ రిలీజ్ చేశారు. ఖుషి 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాలో మెగాస్టార్ చిరంజీవి కూతురి పాత్రలో నటించి అందరిని ఆకట్టుకుంది. ఇందులో ఆ చిన్నారి కీలక పాత్రతో మెప్పించనుందని మేకర్స్ చెబుతున్నారు. ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

# కురుప్ప వసూళ్ల సునామీ

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, త్రిష జంటగా ఆర్జే బాలాజీ దర్శకత్వంలో తెరకెక్కిన మైథలాజికల్ యాక్షన్ డ్రామా 'కరుప్పు' బాక్సాఫీస్ వద్ద రికార్డుల వేట కొనసాగిస్తోంది. ఈ చిత్రం కేవలం 4 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.150 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి సంచలనం సృష్టించింది. వారాంతంలోనే కాకుండా వర్కింగ్ డే అయిన సోమవారం కూడా ఈ సినిమా థియేటర్లలో భారీ వసూళ్లను సాధించింది. అడ్వాన్స్ బుకింగ్స్ కూడా ట్రెండీగా, చాలా స్టాం÷-రగ్‌గా ఉన్నాయి. ఈ జోరు చూస్తుంటే సూర్య సినీ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా 'కరుప్పు' నిలవడం ఖాయంగా కనిపిస్తోంది. పాత రికార్డులను తిరగరాస్తూ దూసుకుపోతున్న ఈ చిత్రం త్వరలోనే రూ.200 కోట్ల క్లబ్‌లో చేరే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# కాక్‌టెయిల్-2 విభిన్నమైన మూవీ

### హీరోయిన్ రష్మిక మందన్నా



వైవిధ్యమైన పాత్రలో ప్రేక్షకుల్ని అలరిస్తూ మెప్పిస్తుంటుంది కథానాయిక రష్మిక. ప్రస్తుతం ఆమె 'కాక్‌టెయిల్ 2' సినిమాతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. హిందీ హీరో షాహిద్ కపూర్, కృతి సనన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రమిది. హోమి అడజానియా దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను ఈ నెల 29న విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఇటీవలే ఈ చిత్రానికి సంబంధించిన మ్యూజికల్ ఈవెంట్‌ను నిర్వహించింది చిత్రబృందం. రష్మిక మాట్లాడుతూ.. 'కాక్‌టెయిల్ 2' చాలా భిన్నమైన చిత్రం. మీ ఊహకు కూడా అందదు. ముఖ్యంగా ఈ సినిమాలో కృతి అద్భుతంగా నటించింది. మాకు, షాహిద్‌కు మధ్య కెమిస్ట్రీ మరో స్థాయిలో ఉంటుంది. ఈ భిన్నమైన ప్రేమకథను అందరూ ఎంజాయ్ చేస్తారు. ఇప్పటి వరకూ మీరు చూసింది చాలా తక్కువ. ముందు ముందు మంచి సర్‌ప్రైజ్‌లు ఉన్నాయి. వాటిని చూడడం కోసం నేను కూడా ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా' అని చెప్పుకొచ్చింది. మడాక్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం జూన్ 19న థియేటర్లలోకి రాబోతుంది.

అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# రైతులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెచ్చరిక**

**పి.ఏ పల్లి కొనుగోలు కేంద్రం, చిలకమర్రి గోడౌన్‌ను కలెక్టర్‌తో కలిసి పరిశీలించిన ఎస్పీ**

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**





ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించినా బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెచ్చరించారు. పి.ఏ.పల్లి మండలంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, చిలకమర్రి ధాన్యం నిల్వ గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్‌తో కలిసి జిల్లా ఎస్పీ గురువారం నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ, తూకం విధానం, నిల్వ ఏర్పాట్లు, రవాణా సౌకర్యాలు, రైతులకు అందిస్తున్న సేవలను ఉన్నతాధికారులు ఇద్దరూ క్షేత్రస్థాయిలో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ రైతులు ఇబ్బంది పడకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా సాగాలి. రైతులకు అందాల్సిన చెల్లింపులు వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి. కేంద్రానికి వచ్చిన రైతులతో అధికారులు నేరుగా మాట్లాడి, వారి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని స్పష్టం చేశారు.

**శాంతిభద్రతలకు పటిష్ట బందోబస్తు..**

ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎక్కడా శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. రైతులు ఎటువంటి మధ్యవర్తులను (దళారులను) ఆశ్రయించవద్దు. నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని ఎస్పీ తెలిపారు. వేసవి దృష్ట్యా కనీస సౌకర్యాలు తప్పనిసరి ప్రస్తుత వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన కనీస వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. తాగునీరు, నీడ సౌకర్యం, కూర్చునేందుకు తగిన సదుపాయాలు, అత్యవసర పరిస్థితుల కోసం ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్) కిట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. రైతుల ప్రయోజనాలే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, కొనుగోలు ప్రక్రియ నుండి మిల్లింగ్ వరకు ప్రతి దశలోనూ పారదర్శకత, సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసరావు, మల్లేపల్లి సీఐ నవీన్, ఎస్ఐ నరసింహులతో పాటు సంబంధిత శాఖల అధికారులు, పోలీస్ సిబ్బంది, ఐకేపీ ప్రతినిధులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## చిట్యాలలో కౌమార బాలికల హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్



**అక్షర కలం: చిట్యాల,**

ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" (99 రోజుల కార్యాచరణ ప్రణాళిక) లో భాగంగా గురువారం చిట్యాల పురపాలక సంఘం పరిధిలో కౌమార బాలికలకు ప్రత్యేక హెల్త్ స్క్రీనింగ్ క్యాంపును నిర్వహించారు. మెప్మా పీడీ ఆదేశాల మేరకు, చిట్యాల మున్సిపల్ కమిషనర్ గురులింగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.? ఈ సందర్భంగా పురపాలక సంఘ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ మరియు కౌన్సిలర్లు పాల్గొని, కౌమార దశలో ఉన్న బాలికలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇలాంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ?ఈ క్యాంపులో వైద్యులు బాలికలకు అవసరమైన ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను అందజేశారు. అలాగే రక్తహీనత నివారణ, పౌష్టికాహార ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.?ఈ కార్యక్రమంలో మెప్మా టీఎంసీ ఏఎన్ఎం లు, మెప్మా సిబ్బంది మరియు పట్టణ పరిధిలోని కౌమార బాలికలు పాల్గొన్నారు.

## సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

యాదాద్రి భువనగిరి జిల్లా సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం భువనగిరి కొత్త బస్టాండ్ ఆవరణలో ప్రజలకు, ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యసాయి సేవా సమితి కన్వీనర్ సోమ కృష్ణమూర్తి, సభ్యులు రాచమల్ల వినోద్ కుమార్ లు మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజల, ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో చలివేంద్రం ఏర్పాటు చేయడం, మజ్జిగ పంపిణీ, అన్నదానం చేయడం లాంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ఆశీర్వాదంతో చేసే సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు బుస్స శ్రీనివాస్, అరుణ్ కిషోర్,, ఎన్. విజయ్ కుమార్, సీ. హెచ్ . రాజు, శ్రీధర్ , మోహన్, మహిళా సభ్యులు సి. హెచ్ ప్రవీణ, పి. రజని, సోమ సరస్వతి, వాకిటి అరుణ, భువనగిరి బస్ స్టేషన్ మేనేజర్ వెంకటయ్య , కంట్రోలర్, ప్రయాణికులు పాల్గొన్నారు.

## తరుగు పేరుతో మిల్లర్ల దోపిడీని అరికట్టాలి

**-- కలెక్టర్ కు భాజాపా నాయకుల వినతి**

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

యాదాద్రి భువనగిరి జిల్లాలో రైతుల ధాన్యం కొనుగోళ్ళలో జాప్యం, మౌలిక వసతుల లేమి, 'తరుగు–తేమ' పేరుతో దోపిడీని అరికట్టి, యుద్ధప్రాతిపదికన ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని కోరుతూ గురువారం భాజాపా నాయకులు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రైతుల ధాన్యం సకాలంలో కొనుగోలు చేసి, ధాన్యం లిఫ్టింగ్ చేసిన వెంటనే ఆలస్యం లేకుండా వారం రోజుల్లోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని పోచంపల్లిలో రైస్ మిల్లర్లు సిండికేట్ గా మారి రైతులు పండించిన 300 బస్తాల్లో, 45 బస్తాలు కోత పెడుతున్నారని జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి వెంటనే స్పందించి పౌర సరఫరాల శాఖ అధికారి ద్వారా సమాచారం



తెలుసుకొని, రైతులను మోసం చేస్తున్న మిల్లర్ల పై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాయ దశరథ, తుమ్మల మురళీధర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య, చందా మహేందర్ గుప్తా, జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్ర శేఖర్ , జిల్లా కార్యదర్శులు లక్ష్మీనారాయణ, కామిటీకారి కృష్ణ, తడిసిన మల్లారెడ్డి, వైజంతి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాధురి చంద్ర, ఆనంద్ గౌడ్ , నరేశ్ తదితరులు పాల్గొన్నారు,

## రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలి

**భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్**

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**



భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు మనమంతా కలిసికట్టుగా కృషి చేయాలని భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. గురువారం దేశ మాజీ ప్రధాని వర్ధంతి సందర్భంగా భువనగిరి మున్సిపాలిటీలోని 23 వ వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ మాట్లాడుతూ దేశ ప్రధాన మంత్రిగా రాజీవ్ గాంధీ, శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రపంచ దేశాలకు సరితూగే విధంగా భారత దేశాన్ని ఉన్నత స్థానానికి తీసుకెళ్లాడని ఆయన అన్నారు. యువతకు ప్రాధాన్యతనిస్తూ ఓటు హక్కు వయస్సును 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందన్నారు. 75 వ రాజ్యాంగ సవరణ ద్వారా ఢిల్లీ నుంచి నేరుగా గ్రామపంచాయతీలకు నిధులు అందే విధానాన్ని సంస్కరణల ద్వారా తీసుకొచ్చారని ఆయన తెలిపారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఆశయాలకు అనుగుణంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన రాజీవ్ గాంధీ పేరు దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. భారత దేశ సమగ్రత, లౌకికవాదం, సౌభ్రాతృత్వం కోసం, టెర్రరిజాన్ని , తీవ్రవాదాన్ని అణచివేయడంలో రాజీవ్ గాంధీ తన ప్రాణాలను సైతం కోల్పోయారని ఆయన తెలిపారు. రాజీవ్ గాంధీ అమరుడైన రోజుకు గుర్తుగా ప్రతి ఒక్క భారతీయుడు "యాంటీ టెర్రరిజం డే" గా పాటిస్తూ ప్రతి ఒక్కరూ తీవ్రవాదాన్ని వ్యతిరేకించాలని ప్రతిజ్ఞ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం వృద్ధులకు, పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బర్రె పూజిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు రవివర్ధన్, మాటూరు బిక్షపతి, గోపే బాబు, బర్రె నరేందర్, భూషపాక ఈశ్వర్ బాబు, దండు నరేష్, భూషపాక మల్లేష్, బర్రె బాబు, బర్రె క్రాంతి, బర్రె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

**మేయర్ చైతన్య శ్రీనివాస్ రెడ్డి**

**కౌమార బాలికలకు ప్రత్యేక ఆరోగ్య స్క్రీనింగ్ శిబిరం**

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ముమ్మరంగా తనిఖీలు**

**89 మంది బాలికలకు వైద్య పరీక్షలు.. ఉచితంగా మందుల పంపిణీ**

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**





రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల యాక్షన్ ప్లాన్'లో భాగంగా 15--18 సంవత్సరాల వయస్సు గల కౌమార బాలికల ఆరోగ్య పరిరక్షణ కోసం పానగల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్ సి )లో గురువారం ప్రత్యేక ఆరోగ్య స్క్రీనింగ్ శిబిరాన్ని నిర్వహించారు. ఈ నెల 18న ప్రారంభమైన ఈ ప్రత్యేక శిబిరాలు మే 23 వరకు కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, బాలికల ఆరోగ్య సంరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. కౌమార దశలో సరైన ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో వచ్చే అనేక వ్యాధులను ముందే నివారించవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా రక్తహీనత, పోషకాహార లోపం, నెలసరి పరిశుభ్రత వంటి అంశాలపై ప్రతి బాలికకు కనీస అవగాహన అవసరమని, వైద్యులు ఇచ్చే సూచనలను తప్పకుండా పాటించాలని ఆమె సూచించారు. మున్సిపల్ కమిషనర్ బి. శరత్ చంద్ర మాట్లాడుతూ, 15 నుండి 18 సంవత్సరాల వయస్సు గల బాలికలలో హార్మోన్ల మార్పుల కారణంగా శారీరక, మానసిక సమస్యలు రావడం సహజమన్నారు. ప్రస్తుతం కౌమార బాలికల్లో రక్తహీనత సమస్య ఎక్కువగా కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. సమతుల ఆహారం తీసుకోవడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడం ద్వారానే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. విస్తృతంగా అవగాహన కల్పించిన వైద్య నిపుణులు శిబిరంలో కౌమార బాలికలకు రక్తహీనత, మధుమేహం, బాడీ మాస్ ఇండెక్స్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తబస్సుం మాట్లాడుతూ.. కౌమార దశలో ఋతుస్రావ సమస్యలు, మొటిమలు, శారీరక బలహీనత, మానసిక ఒత్తిడి వంటి సమస్యలు ఎక్కువగా వస్తుంటాయని, సరైన పోషకాహారం, పరిశుభ్రత, వైద్యుల సలహాలతో వీటిని సులభంగా అధిగమించవచ్చని తెలిపారు.

**గణనీయమైన స్పందన..**

ఈ ఆరోగ్య శిబిరానికి బాలికల నుండి విశేష స్పందన లభించింది. పానగల్ పరిసర ప్రాంతాలకు చెందిన మొత్తం 89 మంది కౌమార బాలికలు ఈ శిబిరానికి విచ్చేసి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. వారికి అవసరమైన మందులను, పోషకాహార సలహాలను వైద్యులు అందించారు. ?ఈ కార్యక్రమంలో నల్లగొండ పిఏసిఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు, కార్పొరేటర్లు పేర్ల మల్లేశ్వరి, ఆలకుంట్ల ఝాన్సీ, మెప్మా టీఎంసీ శ్రీనివాస్, సి.ఓలు అనిల్ కుమార్, జ్యోతి, రాజా, నరసింహ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల రాష్ట్ర సదస్సు గోడ ప్రతులను ఆవిష్కరించిన భువనగిరి ఎం పి, ఎమ్మెల్యే

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ( ఎన్ పి ఆర్ డి ) ఆధ్వర్యంలో ఈ నెల 29, 30, 31 తేదీల్లో యాదగిరిగుట్టలో జరిగే రాష్ట్ర సదస్సుకు సంబంధించిన గోడ ప్రతులను భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లు హైదరాబాద్ లో గురువారం వేరు వేరుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వికలాంగుల హక్కుల సాధనకోసం, సంక్షేమానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగుల హక్కుల రక్షణకు, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లగురుగుల హరిబాబు, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు కే. వెంకట్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అడవయ్య యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సురుపంగ ప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోల్లేపల్లి స్వామి , కోశాధికారి కొత్త లలిత, నాయకులు పాండాల శ్రీహరి, గంగాధరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెచ్చరిక**

**మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లకు ప్రత్యేక కౌన్సిలింగ్**

**ప్రభుత్వ ఆదాయంలో భారీ వృద్ధి**

**ఈ ఏడాది ఇప్పటివరకు 83 కోట్ల ఆదాయం సమకూరినట్లు వెల్లడి**

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ స్పష్టం చేశారు. మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఇసుక రవాణా ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులు, అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారితో ఆయన ఒక ప్రత్యేక కౌన్సిలింగ్ సమావేశం నిర్వహించి, వారికి చట్టాలపై అవగాహన కల్పించారు.కట్టుదిట్టమైన చర్యలతో పెరిగిన ప్రభుత్వ ఆదాయం?ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు తీసుకుంటున్న కట్టుదిట్టమైన చర్యల వల్ల ప్రభుత్వ ఆదాయం గణనీయంగా పెరిగిందని వివరించారు. ఇసుక రవాణా ద్వారా ప్రభుత్వానికి వచ్చిన ఆదాయ వివరాలను ఆయన వెల్లడించారు.



83 కోట్లు...

2024 సంవత్సరంలో రూ. 35 కోట్లు,2025 లో రూ. 43 కోట్లు, 2026 లో నేటివరకు రూ. 83 కోట్లు ఆదాయం వచ్చింది.

**196 అక్రమ రవాణా కేసులు...**

నల్లగొండ జిల్లా పరిధిలో ఈ సంవత్సరం ఇప్పటివరకు దాదాపు 196 అక్రమ ఇసుక రవాణా కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణాపై అత్యంత సీరియస్‌గా ఉందని, చట్టవ్యతిరేకంగా ఇసుక తరలింపుకు పాల్పడితే కేసులు నమోదు చేయడమే కాకుండా వాహనాలను కూడా సీజ్ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.అనుమతులు లేకుండా ఇసుక తరలించడం, అధిక లోడ్‌తో వాహనాలు నడపడం, నకిలీ బిల్లులతో రవాణా చేయడం వంటి చర్యలన్నీ నేరాల కిందికే వస్తాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో గుట్టుచప్పుడు కాకుండా ఇసుక తరలించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు.



పైరవీలకు తావులేదు..

అక్రమ ఇసుక రవాణా కేసుల్లో ఎలాంటి పైరవీలు, రాజకీయ సిఫార్సులు నడవవని, కేవలం చట్ట ప్రకారమే చర్యలు ఉంటాయని ఎస్పీ తేల్చి చెప్పారు. జిల్లాలో సహజ వనరుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని అన్నారు. అలాగే, ట్రాక్టర్ డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. ఎక్కడైనా అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే ప్రజలు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు, రూరల్ సీఐ పి.ఎన్.డి ప్రసాద్, ఎస్.ఐ లు లక్ష్మయ్య, కృష్ణయ్యలతో పాటు ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్, లెప్రసీ కాలనీ సందర్శించిన కలెక్టర్

-- సమస్యలను పరిష్కరించాలని ఆదేశించిన కలెక్టర్

అక్షరకలం బీబీనగర్



బీబీనగర్ మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మరియు లెప్రసీ కాలనీ ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి గురువారం సందర్శించారు. ఈసందర్భంగా కాలనీ వాసులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న రహదారి సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, గ్రామ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ మరియు సంబంధిత అధికారులు కాలనీలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ పర్యటనలో అధికారులు కాలనీని సందర్శించి, నిర్మించిన ఇళ్లను పరిశీలించారు. రోడ్డు సమస్యను అధికారులు త్వరలోనే పరిష్కరిస్తారని కలెక్టర్ కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, హౌసింగ్ పీడీ లక్క అలివేలు, ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, ఎంఈఓ సురేశ్ రెడ్డి, పీఆర్ ఏఈ రాకేష్ , హౌసింగ్ ఏఈ గీత, గ్రామ పంచాయతీ కార్యదర్శి జాకిరుద్దీన్, ఉప సర్పంచ్ గోలి నర్సింహా రెడ్డి, వార్డు సభ్యులు నెల్లుట్ల శ్రీశైలం, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి

**అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రమాదం జరిగిందని రైతు ఆరోపణ**



యాదాద్రి భువనగిరి అక్షర కలం

భువనగిరి మండలంలోని సిరివేణికుంట గ్రామంలో విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు పడాల సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం తన వ్యవసాయ బావి వద్ద విద్యుత్ సర్వీస్ వైర్ ప్రమాదకరంగా ఉందని పలుమార్లు విద్యుత్ అధికారులకు పిర్యాదు చేసినా స్పందించలేదని, గురువారం విద్యుత్ సర్వీస్ వైరు తెగి పడడంతో పాడి గేదె మృతి చెందినట్లు బాధిత రైతు ఆరోపించారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి గ్రామంలోని విద్యుత్ సర్వీస్ వైర్ లను సరి చేయాలని, సుమారు యాభై వేల రూపాయలు ఆర్థికంగా నష్టపోయిన రైతుకు ఆర్థిక సాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# పాలిసెట్-2026 వెబ్ కౌన్సిలింగ్ ఈనెల 27 నుంచి ప్రారంభం...

**సాంకేతిక విద్య ద్వారా త్వరగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి... ప్రిన్సిపల్ ఐలయ్య.**

అక్షర కలం నాగార్జున సాగర్ / నందికొండ



పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పాలిసెట్-2026 వెబ్ కౌన్సిలింగ్ ప్రక్రియ ఈనెల 27 నుంచి ప్రారంభమవుతుందని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఎ. ఐలయ్య తెలిపారు.పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పాలిసెట్-2026 వెబ్ కౌన్సిలింగ్ ప్రక్రియ ఈనెల 27 నుంచి ప్రారంభమవుతుందని నాగార్జున సాగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో తెలంగాణ పాలీసెట్--2026 కౌన్సెలింగ్ నిర్వహించబడనున్నది. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సమయానికి స్లాట్ బుకింగ్ చేసుకొని, అవసరమైన ఒరిజినల్ సర్టిఫికేట్లు మరియు జిరాక్స్ ప్రతులతో హాజరుకావలసిందిగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎ. ఐలయ్య గారు తెలిపారు.పాలిసెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులు మే 27 నుంచి 31 వరకు ఆన్‌లైన్ ద్వారా ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. మే 29 నుంచి జూన్ 3 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్, వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. జూన్ 6న సీట్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు.

# తీవ్ర ఎండలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలి ఎస్ఐ జె. జగన్

అక్షర కలం,(చౌటుప్పల్):

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో తీవ్ర ఎండలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ జగన్ ప్రజలకు సూచించారు.అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న సమయంలో బయటకు రావద్దని తెలిపారు.తగినంత నీరు తాగుతూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని,చిన్నపిల్లలను వృద్ధులను ఎండలో ఎక్కువసేపు తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఎండల నేపథ్యంలో వడదెబ్బ లక్షణాలు కనిపించినట్లయితే వెంటనే ఆసుపత్రికి తరలించి వైద్యం చేయించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేశారు.



# సర్వేల పేరుతో వచ్చే సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త

**ఆధార్, బ్యాంక్ వివరాలు,ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దు**

**అనుమానం వస్తే వెంటనే 1930కి కాల్ చేయండి**

**సీఐ మన్మధ కుమార్**

అక్షరకలం చౌటుప్పల్

జనగణన, ప్రభుత్వ సర్వేల పేరుతో ఇంటింటికీ వచ్చి ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు,ఓటీపీలు అడిగే సైబర్ మోసగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చౌటుప్పల్ సీఐ మన్మధ కుమార్ హెచ్చరించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఇటీవల కొందరు సైబర్ నేరగాళ్లు ప్రభుత్వ ఉద్యోగులమంటూ ఇళ్లకు వచ్చి జనగణన,ఆరోగ్య సర్వే,ఆధార్ అప్‌డేట్ పేరుతో ప్రజల వ్యక్తిగత సమాచారం సేకరిస్తున్నారు.అధికారిక సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లోనూ ఫోన్‌కు వచ్చే ఓటీపీలు,బ్యాంక్ ఖాతా నంబర్లు,పిన్ నంబర్లు, పాస్‌వర్డ్‌లు అడగరు అనే విషయాన్ని ప్రజలు గమనించాలి అని స్పష్టం చేశారు.



**పజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు..**

గుర్తింపు కార్డు తనిఖీ.. సర్వే కోసం వచ్చేవారి ప్రభుత్వ గుర్తింపు కార్డులను తప్పనిసరిగా తనిఖీ చేయాలి.అనుమానం వస్తే ఫోటో తీసుకోవాలి.ఓటీపీ షేర్ చేయవద్దు.. బ్యాంక్ నుండి,ఇతర సంస్థల నుండి వచ్చే ఓటీపీలను ఎవరితోనూ పంచుకోవద్దు.అపరిచిత లింకులు క్లిక్ చేయవద్దు.వాట్సాప్,ఎస్ఎంఎస్ ద్వారా వచ్చే అపరిచిత లింకులను క్లిక్ చేయవద్దు.ఏపీకే ఫైల్స్ డౌన్‌లోడ్ చేయవద్దు. బ్యాంక్ వివరాలు ఇవ్వవద్దు.. ఖాతా నంబర్,ఏటీఎం కార్డు నంబర్, సివివి పిన్ వంటివి ఎవరికీ చెప్పవద్దు.ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సర్వే పేరుతో తిరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌కు గానీ,సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కి గానీ సమాచారం అందించాలని సీఐ కోరారు.

# రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకు కృషి చేయాలి

**మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు**

అక్షరకలం కోదాడ



భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ఏర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు అన్నారు. గురువారం వారి నివాసంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మున్సిపల్ వైస్ చైర్మన్, స్థానిక వార్డు కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ యువతకు ఓటు హక్కు కల్పించడంతో పాటు దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికిన మహోన్నత నాయకుడు రాజీవ్ గాంధీ అని ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లీశ్వరి, కౌన్సిలర్లు తోట శ్రీను,కోటిరెడ్డి, కందుల కోటేశ్వరరావు, హరి ప్రసాద్,పాశం శ్రీను, గుండాపూనేని నాగేశ్వరరావు,గంధం పాండు, వంగూరి గోపి, షాబుద్దీన్, సుశీల రాజు, ఉప్పగండ్ల శ్రీను,ముస్తఫా, జనార్ధన్, అలీ భాయ్, కాంపాటి శ్రీను, పాల్గొన్నారు.

# జూన్ 1న సీఎం క్యాంప్ ఆఫీస్ ముట్టడి

**---జేఏసీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సురవి యాదయ్య గౌడ్**

అక్షరకలం కోదాడ

గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టిన మాజీ సర్పంచులకు రావలసిన పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జూన్ 1న చేపట్టబోయే ముఖ్యమంత్రి క్యాంప్ ఆఫీస్ ముట్టడిని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపునిచ్చింది. గురువారం కోదాడ పట్టణంలో క్యాంప్ ఆఫీస్ ముట్టడికి సంబంధించిన వాల్ పోస్టర్లను జేఏసీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సురివి యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 నుంచి 2024 వరకు ఐదేళ్ల కాలంలో సర్పంచులు అప్పులు తెచ్చి మరీ గ్రామాల్లో ఎన్నో ప్రగతి పనులు చేపట్టారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎస్ఎఫ్‌సీ,ఎస్‌డీఎఫ్, సీడీఎఫ్ మరియు మన ఊరు మన బడి నిధులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు రాకపోవడంతో మాజీ సర్పంచులు కొందరు ఆత్మహత్యలు చేసుకోగా మరికొందరు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బిల్లులు చెల్లించకపోతే జూన్ 1న హైదరాబాద్‌లోని సీఎం క్యాంప్ ఆఫీస్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ ముట్టడి కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న మాజీ సర్పంచులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కేశబోయిన మల్లయ్య యాదవ్, కోదాడ మండల సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు దొంగల లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ పొట్ట శ్రీ విజయ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# రైస్ మిల్లు కాలుష్యంపై చిట్యాల ప్రజల పోరు

అక్షర కలం : చిట్యాల



నల్గొండ జిల్లా చిట్యాల పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్లు నుండి వెలువడుతున్న నల్లటి బూడిద, పొట్టు ఇతర కాలుష్యకారక పదార్థాల నుండి తమను కాపాడాలని కోరుతూ చిట్యాల పట్టణ కేంద్రంలోని ఎనిమిదో వార్డు ప్రజలు గురువారం మున్సిపల్ కమిషనర్ గురుస్వామిని కలిసి వినతిపత్రం అందజేశారు. ?ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ. శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్లు ద్వారా వచ్చే నల్లటి బూడిద, పొట్టు వల్ల తాము తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కాలుష్యం కారణంగా శ్వాసకోశ ఇబ్బందులతో పాటు చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర అవస్థలు పడుతున్నారని వాపోయారు. ?అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంపై మండిపాటు ఈ సమస్య గత ఎన్నో ఏళ్ల నుంచి ఉన్నప్పటికీ ప్రజా ప్రతినిధులు గాని, అధికారులు గానీ ఏమాత్రం పట్టించుకోవడం లేదు. రాజకీయ పలుకుబడితో రైస్ మిల్లు యాజమాన్యం మా కాలనీని కాలుష్యకారక బూడిదతో ముంచెత్తుతోంది అని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు.?ఈ తీవ్రమైన సమస్యను వెంటనే పరిష్కరించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న రైస్ మిల్ యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాలుష్యానికి కారణమవుతున్న సదరు మిల్లును పూర్తిగా మూసి వేయించాలని, లేనిపక్షంలో కాలనీవాసులమంతా కలిసి మిల్లు ముందు పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం చైర్మన్ ?జిట్ట రవి పాల భవాని ?పాల రమేష్, బోడ రమేష్, పిల్లి యాదయ్య ?జిట్టా మంగమ్మ, పోకల సరస్వతి, కుక్కల అనిత, చింత నీలమ్మ, పాల ఈశ్వరమ్మ, పాల్గొన్నారు.


# రైతులెవరూ ఆందోళన పడొద్దు

**రబీ ధాన్యం కొనుగోళ్లు వేగవంతం**

**పిఎసిఎస్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ**

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

రబీ ధాన్యం కొనుగోళ్లను మరింత వేగవంతం చేయడం జరిగిందని, అందువల్ల రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. దాన్యం కొనుగోలు వేగవంతం చేసే విషయమై గురువారం అయన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తో కలిసి నల్గొండ జిల్లా, పీఏ పల్లి మండలం, వ్యవసాయ మార్కెట్ యార్డులోని పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా హైవేపై ఖాళీ లారీలు , డీసీఎం లాంటి వాహనాలను ఆపి వాటిని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించి ధాన్యాన్ని మిల్లులకు పంపించే ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేవరకొండ డివిజన్లో రబీ ధాన్యం కొనుగోలుగో భాగంగా దేవరకొండ డివిజన్లో 69 వేల మెట్రిక్ టన్నుల కొనుగోలు కు గాను ఇప్పటివరకు 49 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, దాదాపు ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయని, తక్కినది వారం, పది రోజుల్లో లిఫ్ట్ చేసేలా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయడం జరిగిందని, రైతులు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అధైర్యపడవద్దని తెలిపారు. కొనుగోళ్లు వేగంగా చేసేందుకుగాను జిల్లా యంత్రాంగం అవసరమైన అన్ని చర్లలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ గుడిపల్లి మండలం, చిలకమర్రి చౌరస్తా లోని లక్ష్మీ దుర్గ రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైస్ మిల్లర్లు ధాన్యం అన్లోడ్ చేసుకోవడంలో జాప్యం చేయవద్దని ఆదేశించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ రైస్ మిల్లర్లు లేదా ఇతరులు తాలు, తరుగు పేరు మీద రైతులను ఇబ్బందులకు గురి చేస్తే తక్షణమే తమకు ఫోన్ చేయాలని, జిల్లా కలెక్టర్ తో పాటు, తాను, జిల్లా యంత్రాంగం మొత్తం రైతుల కోసం పని చేస్తున్నామని అన్నారు.



# చరిత్రను చాటిన వీధి నాటకాలు

### కళాకారులకు వార్డ్ సభ్యుల ఘన సన్మానం



**మహమ్మదాబాద్. మే 21.అక్షర కలం :**

గ్రామీణ సంస్కృతి, చరిత్రను ప్రతిబింబించే వీధి నాటకాలకు గాధిర్యాల్ గ్రామంలో విశేష ఆదరణ లభించింది. మండల పరిధిలోని గ్రామంలో గత ఐదు రోజులుగా కొనసాగిన శ్రీ ముని రంగస్వామి వీధి నాటకాలు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా 7, 8వ వార్డు సభ్యులు తలారి భాగ్యలక్ష్మి, జి. పాండు నాటక కళాకారులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. వీధి నాటకాలు మన చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను నేటి తరానికి చేరవేసే గొప్ప కళారూపాలని అన్నారు. ప్రతి గ్రామంలో ఇలాంటి సాంప్రదాయ కళలను ప్రోత్సహించి యువతకు చరిత్రపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ ప్రజలు, యువకులు వీధి నాటకాల పరిరక్షణకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. శ్రీ ముని రంగస్వామి నాటకంలో కళాకారులు విభిన్న పాత్రల్లో ఒదిగిపోయి ప్రేక్షకులను అలరించారు. వారి నటనకు గ్రామస్తులు ప్రశంసలు కురిపించారు. కార్యక్రమంలో సన్‌డ్రెస్ కేశవులు, పులి అనంతయ్య, దాన్నేమోని కృష్ణయ్య, ఎన్. కృష్ణయ్య, వీధి నాటక పంతులు అక్కంపేట అనంతయ్య, కృష్ణాజీ, రుక్కయ్యతో పాటు గ్రామస్తులు, నాటక బృంద సభ్యులు పాల్గొన్నారు.

# సర్పంచుల సంఘానికి కొత్త సారథ్యం

### నవాబుపేట మండల అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలి

### ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆకాంక్ష



**నవాపేట్. మే 21.(అక్షర కలం) ;**

నవాబుపేట మండల సర్పంచుల సంఘం నూతన కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరగడంతో మండల రాజకీయ, గ్రామీణ వర్గాల్లో ఉత్సాహ వాతావరణం నెలకొంది. సంఘం అధ్యక్షుడిగా మూడవాత్ సంతోష్ నాయక్ ఎన్నిక కాగా, నూతన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తే గ్రామాలు అన్ని రంగాల్లో ముందంజలో నిలుస్తాయని అన్నారు. నవాబుపేట మండలంలోని ప్రతి గ్రామం అభివృద్ధి బాటలో పయనించేందుకు నూతన కమిటీ సమిష్టిగా పనిచేయాలని సూచించారు.

అధ్యక్షుడిగా ఎన్నికైన మూడవాత్ సంతోష్ నాయక్ మాట్లాడుతూ... సర్పంచుల హక్కులు, గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసేందుకు కృషి చేస్తామని అన్నారు. నూతన కమిటీ ఎన్నికల సందర్భంగా సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు ఒకరినొకరు అభినందించుకున్నారు. నూతన కమిటీపై గ్రామ ప్రజల్లో భారీ ఆశలు నెలకొన్నాయి.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే,21)**



నారాయణ పేట జిల్లా కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో ఈ నెల 22 న ఉదయం 9:30 గంటలకు నిర్వహించే జిల్లా స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్యశాఖ, పాడి పరిశ్రమ అభివృద్ధి, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి హాజరవుతున్నారనీ జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక తెలిపారు. జిల్లా స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీస్ జాగిలంతో ప్రత్యేక తనిఖీలు: - మద్దూర్ ఎస్సై శ్రీనివాసులు

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే,21)**



నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు మద్దూర్: మత్తు పదార్థాల నిర్మూలనకు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా ఈ రోజు మద్దూరు మండల కేంద్రంలో ఈగల్ ఫోర్స్ టీంతో ప్రత్యేక శిక్షణ పొందిన నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలంతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు మద్దూర్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.ఈ సందర్భంగా బస్ స్టాండ్ పాన్ షాపులు తదితర ప్రదేశాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. మత్తు పదార్థాల రవాణా, నిల్వ, విక్రయాలు మరియు వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎస్ఐ తెలిపారు.ప్రజలు ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను వినియోగిస్తున్నా, రవాణా చేస్తున్నా లేదా సరఫరా చేస్తున్నా వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా డయల్-100కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ తనిఖీల్లో నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ పీసీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ సదస్సు

### ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ అరవింద్ సహాయ్, ముఖ్య వక్తగా డాక్టర్ ఇమంది శంకరరావు

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

భారతదేశంలో ప్రాక్టీస్-ఆధారిత విద్య యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దే లక్ష్యంతో, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం లోని స్కూల్ ఆఫ్ బిజినెస్ జూన్ 26-27 తేదీలలో పాప్ కాన్ 2026 పేరిట ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ రెండు రోజుల సదస్సును నిర్వహించనుంది. ఆచరణాత్మక విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణుల కోసం భారతదేశపు మొట్టమొదటి ప్రత్యేక సదస్సుగా దీనిని అభివర్ణిస్తూ, గీతం సెంటర్ ఫర్ బిజినెస్ ఎంగేజ్ మెంట్ చైర్ పర్సన్ డాక్టర్ జోసెఫ్ పాల్ గురువారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సదస్సు దేశంలో ఆచరణాత్మక విద్యావేత్తల కోసం ఒక జాతీయ ఉద్యమానికి నాంది పలుకుతుందని అభిప్రాయపడ్డారు.ఈ సదస్సుకు మేనేజ్ మెంట్ డెవలప్ మెంట్ ఇన్ స్టిట్యూట్ గుర్గావ్ డైరెక్టర్, బిర్లానూ లిమిటెడ్, టాటా ఏఐఏ, మ్యాటర్, బ్రాండ్ స్కేప్స్, వర్ధమాన్ లలో స్వతంత్ర డైరెక్టర్ గా ఉన్న ప్రొఫెసర్ అరవింద్ సహాయ్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని, ఎండీఐ గుర్గావ్ మాజీ చైర్మన్, జీఎంఆర్ గ్రూపు స్వతంత్ర డైరెక్టర్ డాక్టర్ ఇమంది శంకరరావు ముఖ్య వక్తగా కీలకోపన్యాసం చేయనున్నట్టు ఆయన తెలియజేశారు.ఆచరణాత్మక విద్యకు భారతదేశంలో పెరుగుతున్న డిమాండ్ ను దృష్టిలో ఉంచుకుని, పరిశ్రమ నైపుణ్యాన్ని విద్యా రంగానికి తీసుకువచ్చే నిపుణులకు అవసరమైన పరికరాలను అందించడానికి, వారిని అనుసంధానించడానికి, సాధికారత కల్పించడానికి పాప్ కాన్ 2026 రూపొందించామన్నారు. ఈ సదస్సులో ప్యానెల్ చర్చలు, నిపుణుల ప్రసంగాలు, కీలకోపన్యాసాలు, కార్యశాలలు, నెట్ వర్కింగ్ అవకాశాల ద్వారా ఆచరణాత్మక నిపుణులు, విద్యావేత్తల ప్రత్యేక సమ్మేళనం ఉంటుందని డాక్టర్ జోసెఫ్ తెలిపారు.పరిశ్రమ నుంచి విద్యారంగానికి మారడం, ఆచరణాత్మక నిపుణుల అంతర్దృష్టులను విద్యాపరమైన కఠినత్వంతో అనుసంధానించడం, కేస్ స్టడీస్, కేస్ లెట్లకు సహకరించడం, విద్యా రంగంలో వృత్తి అవకాశాలను అన్వేషించడం, నిర్మాణాత్మక పరివర్తన ప్రణాళికలను రూపొందించడం, ఉన్నత విద్యలో ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టీస్ యొక్క అభివృద్ధి చెందుతున్న పాత్రను అర్థం చేసుకోవడం వంటివి ఈ సదస్సులోని ముఖ్యాంశాలుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యావేత్తలు, ఆచరణాత్మక నిపుణుల మధ్య పరిచయాలు, సహకారం, పరస్పర సంభాషణకు కూడా వీలుకల్పిస్తుందన్నారు.ఈ సదస్సు ముఖ్యంగా ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టీసు, అసిస్టెంట్ లేదా అసోసియేట్ ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టీస్, అనుబంధ అధ్యాపకులు, అతిథి ఉపన్యాసకులు, బోధనపై ఆసక్తి ఉన్న పారిశ్రామికవేత్తలు, విద్యా రంగంలో వృత్తిని ఆశించే నిపుణులు, కార్పొరేట్ శిక్షకులు, కన్సల్టెంట్లు, అలాగే విద్యా సంస్థల డీన్లు, డైరెక్టర్లు, రిక్రూటర్లకు ఎంతో ఉపయోగపడుతుందని డాక్టర్ జోసెఫ్ పాల్ వివరించారు.ఇందులో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు తమ పేర్ల నమోదు, రుసుము తదితర వివరాల కోసం కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ అలేఖ్య మారంను ఎవవఏస్త్రఋఖుఏ.వంబ కు ఈ-మెయిల్ ద్వారా కానీ, లేదా 96500 89575కు ఫోన్ చేయడం ద్వారా గానీ సంప్రదించాలని ఆయన సూచించారు.

# నైపుణ్య శిక్షణతోనే నిరుద్యోగానికి చెక్

### పేద విద్యార్థులకు ఉచిత శిక్షణ అందిస్తున్నాం

### టాస్క్ ట్రైనింగ్ సెంటర్‌లో విద్యార్థులతో మమేకమైన ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్ నగర్. మే 21.అక్షర కలం :**

మహబూబ్‌నగర్ పట్టణ యువతకు ఉపాధి అవకాశాల దిశగా నైపుణ్య శిక్షణే బంగారు బాట అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. పట్టణంలోని టాస్క్ ట్రైనింగ్ సెంటర్‌ను ఆయన సందర్శించి అక్కడ జరుగుతున్న ఉద్యోగ, ఉపాధి ఆధారిత శిక్షణ కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకోవడంతో పాటు శిక్షణ విధానం, కోర్సుల నాణ్యతపై ట్రైనర్లను అడిగి వివరాలు సేకరించారు.యువతకు డిగ్రీలు మాత్రమే సరిపోవని, కాలానుగుణ నైపుణ్యాలు ఉంటేనే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. గతంలో మహబూబ్‌నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో ఎంఎస్ ఆఫీస్ కంప్యూటర్ కోర్సు పూర్తి చేసిన ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు ప్రస్తుతం టాస్క్ ఆధ్వర్యంలో ప్రత్యేక నైపుణ్య శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగాలకు అవసరమైన కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ పరిజ్ఞానం, ఇంటర్వ్యూ టెక్నిక్స్ వంటి అంశాల్లో శిక్షణ ఇస్తున్నామని చెప్పారు.ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల విద్యార్థులు ఫీజుల భారం వల్ల శిక్షణకు దూరం కాకూడదనే ఉద్దేశంతో తన సొంత నిధుల ద్వారా సహాయం అందిస్తూ ఉచిత శిక్షణ కల్పిస్తున్నట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువత కూడా ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి, ఉద్యోగ రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు.టాస్క్ ట్రైనింగ్ సెంటర్‌లో విద్యార్థులు చూపుతున్న ఆసక్తి, నేర్చుకునే తపన తనను ఎంతో ఆకట్టుకుందని యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. నైపుణ్యాభివృద్ధి ద్వారానే రాష్ట్ర యువత భవిష్యత్తు బలోపేతం అవుతుందని, నిరుద్యోగ సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారం లభిస్తుందని అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలను విస్తరించే దిశగా టాస్క్ సంస్థ సమర్థవంతంగా పనిచేస్తోందని కొనియాడుతూ ట్రైనర్లు, నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎంపీ ప్రవీణ్ కుమార్, మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, టాస్క్ ఇంచార్జి హెచ్.సతీష్ కుమార్, ట్రైనర్లు ఎం.సతీష్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకుల వద్ద జాగ్రత్తలు పాటించాలి: మరికల్ సీఐ భగవంత్ రెడ్డి.

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే,21)**



బ్యాంకులకు వచ్చే ప్రజలు, బ్యాంకు అధికారులు, సిబ్బంది భద్రత విషయంలో తగిన జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని మరికల్ సీఐ భగవంత్ రెడ్డి సూచించారు. మరికల్ సీఐ భగవంత్ రెడ్డి, ఎస్ఐ రాములు మరికల్ పట్టణంలోని బ్యాంకులను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా బ్యాంకుల పరిసర ప్రాంతాల్లో నాణ్యమైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అవి నిరంతరం పనిచేసేలా చూడాలని తెలిపారు. బ్యాంకులకు నగదు లావాదేవీల కోసం వచ్చే ఖాతాదారులు అపరిచితుల మాటలు నమ్మవద్దని, డబ్బు లెక్కించే సమయంలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ఈ సందర్భంగా సీఐ భగవంత్ రెడ్డి మాట్లాడుతూ... బ్యాంకుల వద్ద నిత్యం రద్దీ ఎక్కువగా ఉండటంతో దొంగతనాలు, మోసాలు జరిగే అవకాశాలు ఉంటాయని, అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకులో నగదు డ్రా చేసిన తర్వాత డబ్బును బహిరంగంగా చూపించకుండా జాగ్రత్తగా తీసుకెళ్లాలని తెలిపారు. అపరిచిత వ్యక్తులు సహాయం పేరుతో దగ్గరకు వచ్చినప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.అలాగే ఏటీఎం కేంద్రాల వద్ద రాత్రి సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఏటీఎం పిన్ నంబర్‌ను ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. బ్యాంకు సిబ్బంది కూడా భద్రతా ప్రమాణాలను పాటిస్తూ ప్రతి లావాదేవీపై నిఘా ఉంచాలని సూచించారు.జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో బ్యాంకులు, ఏటీఎం కేంద్రాల వద్ద తరచూ తనిఖీలు నిర్వహిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని సీఐ పేర్కొన్నారు.

# పార్టీ జెండా ఆవిష్కరణ

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే,21)**



జిల్లా కేంద్రంలో ఈ నెల 26వ తేదీన ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న ౦=ూ పార్టీ జెండా ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు పట్టణ అధ్యక్షులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆధ్వర్యంలో ఏర్పాటైన తెలంగాణ రక్షణ సేన పార్టీకి జిల్లాలో అన్ని వర్గాల ప్రజల నుండి విశేష ఆదరణ లభిస్తోందన్నారు. మహిళలు, యువత, రైతులు, నిరుద్యోగులు, ఉద్యమకారులు పెద్ద ఎత్తున పార్టీ లో చేరుతున్నారని తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని 28 గ్రామాల్లో పార్టీ కమిటీలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఈ నెల 20వ తేదీ నుండి వచ్చే నెల 20వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, మండల కేంద్రాలు మరియు నాలుగు మున్సిపాలిటీల్లో జెండా ఆవిష్కరణ పండుగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 21:**



రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులు అందజేస్తే, వాటిని విక్రయించిన డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్ తెలిపారు. మంచిర్యాల డివిజన్ పరిధిలోని విత్తనాలు, ఎరువుల డీలర్లకు గురువారం గుడిపేట గ్రామంలోని రైతు వేదికలో నకిలీ విత్తనాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీలర్లు ఏ విధంగా బాధ్యత వహించాలి, నిబంధనలు ఉల్లంఘిస్తే ఎలాంటి చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందనే అంశాలపై పోలీసు, వ్యవసాయ శాఖల సమన్వయంతో అవగాహన కల్పించారు. అంతేకాకుండా నకిలీ విత్తనాలు విక్రయించిన డీలర్లతో పాటు తయారీ కంపెనీలపై కూడా కఠిన చర్యలు తీసుకునేలా ఉన్న చట్టాల గురించి వివరించారు. ఈ సందర్భంగా మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్ మాట్లాడుతూ, డీలర్లు తమ షాపులకు సంబంధించిన లైసెన్సులు తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు. షాపులో ఉన్న స్టాక్‌ను రోజువారీగా నమోదు చేయడంతో పాటు విత్తనాలు, పురుగుల మందులు, ఎరువులకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్ తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. రైతులకు ఇచ్చే ప్రతి బిల్లుపై రైతు సంతకం తప్పనిసరిగా తీసుకోవాలని, ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయించరాదని తెలిపారు. ఫర్టిలైజర్లు, పెస్టిసైడ్స్‌కు సంబంధించిన ఫారమ్‌లు, పీసీలు లైసెన్సులో తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని సూచించారు. విత్తనాలకు సంబంధించిన సోర్స్ సర్టిఫికెట్లు అందుబాటులో ఉంచాలని, షాపులో ఉన్న సరుకు, స్టాక్ రిజిస్టర్ మధ్య ఎలాంటి తేడాలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. గడువు ముగిసిన విత్తనాలు, ఎరువులు విక్రయించరాదని హెచ్చరించారు. ప్రతి స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్‌పై మండల వ్యవసాయ అధికారి చేత అటెస్టేషన్ చేయించుకోవాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి స్టాక్ రిపోర్టును మండల వ్యవసాయ అధికారి కార్యాలయానికి పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ రమణమూర్తి, హాజీపూర్ ఎస్సై కిరణ్ కుమార్, లక్షెట్టిపేట ఎస్సై సురేష్ కుమార్, జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్, వ్యవసాయ శాఖ అధికారులు, డీలర్లు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి

**మందమర్రి, మే 21 అక్షర కలం:**



పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ బి 1 క్యాంప్ కార్యాలయంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం భారత రత్నా, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి ఆకారం రమేష్, సీనియర్ నాయకులు, సొత్కు సుదర్శన్, పైడిమల్ల నర్సింగ్, సంగీ సంతోష్ లు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, భారత దేశం కోసం, ప్రజల సంక్షేమం, పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, యువకులకు ఆదర్శంగా ఆనాడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఎనలేని సేవలు అందించారని తెలిపారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955